జనవరి 2011

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

2011 నూతన సంవత్సర శుభాకాంక్షలు



## నిన్ను దీర్ఘాయుష్మంతునిగా చేసెదను.

1 రాజులు 3:14

# పుట్టినరోజు శుభాకాంక్షలు









తెనాలి - సోదరులు సురేంద్ర-పద్మ గార్ల కుమార్తె చిరంజీవి. రుష్మిత పుట్టిన రోజు వేడుక యన్జీఓ కళ్యాణమండపంలో జరిగింది, ఆహ్వానితులకు డా॥ దేవ గారు దేవుని వాక్యము సువార్తనందించారు. అన్యులు సహితం వాక్యం ఎంతో శ్రద్ధగా విని సంతోషించారని సురేంద్ర గారు సాక్ష్యమిచ్చారు. రుష్మిత మేనత్తగారు తెనాలి జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి కూచిపూడి విజయమ్మ-సాంబశివరావుగార్లు ఆశీర్వదించారు. వీరందరి కోసం పాఠకులు ప్రార్థించ మనవి.







గుంటూరు జిల్లా భట్టిప్రోలు, ఇండియన్ గాస్ కంపెనీ అధినేత సోదరులు సునిల్-శ్రీమతి భాగ్యరేఖ గార్ల కుమార్తె చిరంజీవి రణ్విత బర్త్‌డే ఫంక్షన్ గుంటూరు గొట్టిపాటి కళ్యాణ మండపంలో జరిగింది. ఆహ్వానితులకు సువార్తనందించాలనే ఆశతో డా॥ దేవ గారిని ఆహ్వానించారు. సువార్త సందేశం, కుటుంబానికి ఆశీర్వాదపు వాక్యాలు అందించబడ్డాయి.
ఆహ్వానితులు వాక్యాన్ని శ్రద్ధగా ఆలకించారు.
ఈ రెండు కార్యక్రమాలలో బ్ర.ప్రభుదాస్‌గారు చక్కని పాటలు పాడారు.
బ్ర.డియస్వీ రావుగారు, బ్ర.విజయ్‌శేఖర్‌గారు కార్యక్రమాలు నిర్వహించారు.

35
1976 - 2011
సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

*The largest circulated Telugu Christian monthly since 35 years*

జనవరి 2011 సంపుటి 35 సంచిక 1



**వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు:**
ఆచార్య ఆరార్కే మూర్తి

**ప్రచురణకర్త, సంపాదకులు:**
డా॥ దేవసహాయం దండల

సహకారం:
పాస్టర్ పి. సురేశ్ బాబు

సంపాదక వర్గం:
పాస్టర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, బ్రదర్ ఆర్. ఎలూజై, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్

సహాయ సంపాదకులు:
బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్



మా అడ్రస్

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**

51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల,

విజయవాడ - 520 004, ఫోన్ : 2456547,

E-mail: spandana1976@gmail.com



Founder & Chief Editor
ACHARYA R.R.K.MURTHY

Printed, Published and owned by
DEVASAHAYAM DANDALA
Printed at Spandana Offset Printers, Suryaraopet, VJA-2. Ph:2430148, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.


## ఈ సంచికలో..


| | |
|---|---|
| హృదయశుద్ధి | 6 |
| సర్వశక్తిగల దేవుడు | 8 |
| ఆరంభం అద్భుతంగా ... | 10 |
| నూతన వాత్సల్యత | 12 |
| నూతన శుభములు | 14 |
| రక్షించిన నా యేసు | 18 |
| క్రొత్తగా చేసుకొవలసిన ... | 20 |
| బైబిల్ పేర్లు | 24 |
| సొలొమోను షేబ | 25 |
| కుష్ఠప్రసంగాలు | 28 |


### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశంలో |
|---|---|---|
| 1 సంవత్సరం | ₹ 150 | $20 |
| జీవిత సభ్యత్వం | ₹ 2000 | $200 |
| పోషక సభ్యత్వం | ₹ 150 (ప్రతినెల) | $20 |

**ప్రత్యేక మనవి**

అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.150 గానే ఉంచాము. వాస్తవానికి సుమారుగా రు.200/- కంటే ఎక్కువ ఖర్చవుతుంది. పరిచర్య అభివృద్ధి కోసం ప్రార్థించి, ప్రభువు మిమ్ము ను ప్రేరేపిస్తే మీ సేవా కానుకలు పంపాలని మనవి. కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **(SPANDANA)** పేరు మీద మా అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

అకౌంట్ పేరు "స్పందన"
ఆంధ్రాబ్యాంక్, గుణదల (బ్రాంచ్), విజయవాడ.
ఆన్‌లైన్ అకౌంట్ నం. 015810100016691

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
రామవరప్పాడు (బ్రాంచి), విజయవాడ.
ఆన్‌లైన్ అకౌంట్ నం. 31541230212

# స్పందన ప్రతిస్పందన

## క్రీస్తువైపు నడిపించే..

ప్రియులు ప్రభువు సేవకులు స్పందన ఎడిటర్ గారికి దేవుని నామములో వందనములు. స్పందన పత్రిక క్రమంగా అందుచున్నది. హృదయాలను 'స్పందింప' చేసి, కదిలించి, క్రీస్తు వైపు నడిపే ఏకైక మాసపత్రిక 'స్పందన' మాత్రమే.

**జి.వీరన్న, శ్రీకాకుళం.**

## మెదడుకు మేత

ప్రభువు నామమున సంపాదకులకు గారికి వందనములు. మీరు పంపుతున్న స్పందన పత్రిక ప్రతినెల అందుచున్నది. గ.ను.క, మెదడుకు మేత మా కెంతో ఆశీర్వాదకరముగా ఉన్నాయి.

**కె.పుష్పలీల, తెనాలి.**

## అభివృద్ధి

ప్రభువునందు సంపాదకులకు, సోదరి జయమ్మ ప్రభువు పేరట వందనములతో వ్రాయుట. "స్పందన" మాసపత్రిక ప్రతినెలా క్రమముగా వస్తున్నది. అందులో అన్ని అంశములు ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడుచున్నది. గ.ను.క, మెదడుకు మేత ప్రతినెల నింపి పంపుచున్నాను. ప్రతి నెలా పత్రిక కొరకు ఆశతో ఎదురుచూస్తుంటాను.

**ఎ.కె.జయమ్మ, అనంతపూర్.**

## అనేక సంగతులు

ప్రభువునందు అన్నయ్యకు వ్రాయుట ఏమనగా మీరు పంపించు పత్రికను బట్టి వందనాలు. అనేక సంగతులు తెలుసుకుంటున్నాను. యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండి మీరు చేయుచున్న సేవను దీవించును గాక.

**కె.టి.సూర్యరావు, కరీంనగర్.**

## బలపరుస్తుంది

ప్రభువునందు దైవజనులకు, స్పందన ఎడిటర్ గారికి యేసుక్రీస్తు నామమున వందనములతో వ్రాయునది. అయ్యా మీరు ప్రచురిస్తున్న "స్పందన" మాసపత్రిక ఆధ్యాత్మికంగాను, మా యొక్క హృదయాలను ఎంతోగానో బలపరుస్తున్నది. మరియు టీ.వీ. పరిచర్యల ద్వారాకూడా ఆశీర్వాదములు పొందుచున్నందుకు మేము ఎంతగానో సంతోషిస్తున్నాము.

**ఎ.యమ్.రాణి, గుంటూరు.**

## ఆశీర్వాదముగా

క్రీస్తునందు ప్రియులు అయ్యగార్కి క్రిస్మస్, నూతన సంవత్సర శుభములు మరియు వందనాలు. అయ్యా మీరు అందిస్తున్న స్పందన మాస పత్రిక మా ఆధ్యాత్మిక జీవితాలకు చాలా ఆశీర్వాదముగా ఉన్నాయి.

**జెడ్.యోసేబు, చాట్లమేడ.**

## మనశ్శాంతి

అయ్యా! స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక సంపాదకులుకు వందనములు. నేను స్పందన మాసపత్రికను 3 సంవత్సరముల నుండి చదువుచున్నాను. పత్రికలోని ప్రసంగములు నాకు ఆధ్యాత్మికంగాను, మనస్సుకు శాంతి సమాధానములు కలుగుచున్నవి.

**కె.సి. హెచ్.సుబ్బరాయశర్మ, సంతమగులూరు.**

## కృతజ్ఞతలు

స్పందన బృందానికి, హృదయపూర్వక వందనములు. మీరు ప్రచురించుచున్న స్పందన మాసపత్రిక మా హృదయాలకు మేలుకొలుపుగా ఉన్నది. మీ యొక్క ప్రార్ధనల వలన మా బాబు (ప్రశాంత్)కు ఫిట్స్ వ్యాధినుండి విడుదల పొందినాడు. దేవునికి కృతజ్ఞతలు.

**జి.యస్.బాబు, విశాఖపట్నం.**

# సంపాదకీయం....

హెబ్రీ 4.12. ఆదియందున్న వాక్యము అనాది సిద్ధమైన వాక్యం. దేవుని వాక్యము సజీవమైనది. పదునైన ఖడ్గం. దీనికి ఇరువైపులా పదునే. ప్రాణాత్మలను విభజిస్తుంది. కీళ్లను మూలుగును కూడా విభజిస్తుంది. హృదయాలోచనలను తలంపులను శోధిస్తుంది. మానవ చరిత్ర పరిణతి దేవుని వాక్యంలో ప్రవచన రూపంలో గ్రంధస్తం చేయబడి ఉంది. దేవుడు లేఖనాలలో, లేఖనాల ద్వారా మాట్లాడుతూనే ఉన్నాడు. ఆదికాండం గ్రంధంలో మానవ చరిత్రకు ఆరంభం కనిపిస్తోంది. మానవుడి ఆధ్యాత్మిక జీవిత చరిత్ర లౌకిక చర్యలలో మొదటి నుండి ఎలా పరిణతి చెందుతూ వచ్చిందో ఈ ప్రధమ గ్రంధంలో మనం చూడగలం.

యోహాను 1.1. ఆదియందు దేవుని వాక్యం ఉంది. దేవుడు వాక్యమై, మానవ వాఙ్మయ రూపం ధరించాడు. సైతాను వచ్చి ఆదాము దంపతులను పతనావస్థకు తెచ్చిన వైనం. ఆదికాండం 10వ అధ్యాయంలో మానవ జాతుల ఆవిర్భావం. దేవుడు తన పోలిక చొప్పన ఆది మానవుణ్ణి చేశాడు. ఇప్పడు మానవత కోల్పోయిన దేవుని పోలికలను క్రీస్తునందు తిరిగి పొందింది. ఆదాము పడిపోక ముంది ఉన్న స్థితికంటే క్రీస్తునందు మరీ  ఉన్నతమైన స్థితి. క్రీస్తును పోలిన జీవితం మానవుడికి ప్రాప్తించింది. కొలస్సీ 1. 16,17. క్రీస్తు అన్నిటి కంటే ముందున్నవాడు. ఆయనే సమస్తానికి ఆధారభూతుడు. ఆది సంభూతుడు.సర్వమూ క్రీస్తు మయమై పోయింది. ప్రతి మనిషి నూతన సృష్టిగా క్రీస్తునందు పరిణతి చెందే భాగ్యం ప్రాప్తించింది. ఆదాము ద్వారా మరణమొస్తే యేసుక్రీస్తు ద్వారా మృతుల పునరుత్థానం వచ్చింది. ఈ రోజున దేవుని బిడ్డలందరూ క్రీస్తునందు పునరుత్థానపు పిల్లలయ్యారు. యేసు బ్రతికి ఉన్న విశ్వాసులకు జీవం. చనిపోయిన వారికి పువరుత్థానం.

మా పాఠకులకు నూతన సంవత్సర శుభములు సమృద్ధిగా కలుగును గాక!

క్రీస్తునందు భవదీయుడు - ఆరార్కె

# మనలో మాట....

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

మన ప్రభువు, రక్షకుడు యేసు క్రీస్తు దివ్య నామమున కీర్తన 23. 5 **'నేను బతుకు దినములన్నియు కృపా క్షేమములే నా వెంట వచ్చును'** దివ్య వాగ్దానంతో నూతన వత్సరం, నూతన దశాబ్దపు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను.

దేవుని మహా ఉచిత కృపను బట్టే మరో నూతన వత్సరాన్ని మనకు ప్రభువనుగ్రహించారు. అంతే కాదు ఇది నూతన దశాబ్దం! దేవుని మహిమకోసం జీవించటానికి మరో సారి మన జీవితాలను ప్రభువుకు సమర్పించుకుందాము.

నూతన సం॥రంలో ప్రవేశిస్తూ ఉండగా దేవుని కృపలను మరువక జ్ఞాపకం చేసుకుందాము. 2010 సం॥ కొందరికి మంచి జ్ఞాపకాలను, మరి కొందరికి చేదు జ్ఞాపకాలను మిగిల్చి ఉండొచ్చు! మంచి జ్ఞాపకాల కోసం ప్రభువును స్తుతిద్దాము, చేదు జ్ఞాపకాలను ప్రభువు పాదాల వద్ద వుంచుదాము. మన జీవితాల్లోనికి సైతాను తీసుకరావాలని ప్రయత్నించే ప్రతి శాపాన్ని సహితం ఆశీర్వాదముగా మార్చ సర్వశక్తిగల దేవుడు మన దేవుడు.

ఆయన చేసిన మేళ్లను మరువ కూడదు. ఇశ్రాయేలు ప్రజలతో మోషే చివరిగా మాట్లాడుతూ ఓ విషయాన్ని పదే, పదే చెబుతాడు. ఏమిటీ ఆ విషయం? **'జ్ఞాపకముంచుకో! మరచిపోవద్దు!'** మనం ఏం జ్ఞాపకముంచుకోవాలి?

- దాసత్వం నుండి దేవుని విమోచన
- నిబంధన
- దేవుని కట్టడలు
- సూచక క్రియలు, మహత్కార్యాలు
- దేవుని శోధించిన సందర్భాలు (మరలా దేవుని శోధించకుండా ఉండటం కోసం)
- నీవు తిని తృప్తి చెందిన తరువాత , దేవుణ్ని మరువ కూడదు.

ద్వితియోపదేశకాండం 15.12, 4.23, 4.8, 7.19, 9.7, 24, 6.10, 12 లలో ఈ విషయాలను మనం గమనిస్తాము.

వ్యక్తిగతంగా నేను, మా కుటుంబము దేవుని వాగ్దానాల మీద ఆధారపడతాము. ప్రతి ఘడియ, ప్రతి రోజు, ప్రతి నెలా, ప్రతి సంవత్సరం దేవుని వాగ్దానాలు లేక పోతే మనం మనలేము. 2010 సంత్సరానికి దేవుడు నాకిచ్చిన వాగ్దానం ***'మీరు దుఃఖించకండి. యెహోవాయందు ఆనందించటం వలన మీరు శక్తినొందెదరు'. నెహెమ్యా 8.10.***

2010 సం॥ నన్ను బాగా దుఃఖానికి గురిచేసిన విషయాలు రెండున్నాయి. ఒకటి మా అమ్మ ఈ లోక యాత్ర ముగించటం. అయితే అమ్మ ప్రభువు సన్నిధిలో ఉన్నది, ఒకానొకరోజు తిరిగి మరలా కలుసు కుంటాము అనే శుభప్రద నిరీక్షణ కోసం దేవునికి స్తోత్రాలు.

రెండోది గత కొన్ని నెలలుగా పరిచర్యలోని కొన్ని విషయాలు నన్నెంతో మానసిక క్షోభకు గురిచేయాలని శత్రువు ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. అయితే ప్రతి విషయాన్ని ప్రభువుకు అప్పచెప్పి ప్రశాంతంగా ఉండటం దైవజనుల సహచర్యంలో నేర్చుకున్నాను.

చెప్పాలని ప్రయత్నం చేస్తున్న విషయమేమంటే – దేవుని వాగ్ధానము, ముందుగానే నన్ను సిద్ధపరచినది.

పై వాగ్దానంలో మూడు విషయాలు గమనించాలి.

1) దుఃఖించ కూడదు
2) దేవునిలో ఆనందించాలి
3) శక్తినొందుతారు.

ద్వితియోపదేశకాండం 28 అధ్యాయం ప్రకారం ఒక ద్వారం మూసుకపోతే ఏడు శ్రేష్టమయిన ద్వారాలను

దేవుడు తెరుస్తాడు, గనుక ప్రతి విషయంలో దేవునికి కృతజ్ఞతా పూర్వకంగా మన మనవులు తెలియజేయాలి.

ప్రియపాఠకులారా, స్వానుభవంలోనుండి మీకు తెలియజేసే విషయమేమంటే దేవుని వాగ్దానాల మీద మనం ఆధార పడాలి.

మత్తయి 28.20లోని మరో శ్రేష్టమయిన వాగ్దానం జ్ఞాపకం చేసుకుందాము. **ఇదిగో, నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను.** జీవితమంతటిలో మనతో సదా కాలము ఉండేవాడు మన ప్రభువే! మనల్ను ఆదరించేవాడు, ఓదార్చేవాడు అనుదిన జీవితంలో మనకుకావలసిన శక్తి, సామర్థ్యాలను ప్రసాదించే ప్రభువు మనకున్నాడు.

చాలా సార్లు భవిష్యత్తు ఎలా ఉంటుందో మనకు తెలియదు. అయితే భక్తుడు అంటున్నాడు **నా కాలగతులు నీ చేతిలో ఉన్నాయి.** భవిష్యత్తు మనకు తెలియక పోవచ్చు, కాని నీ భవిష్యత్తును ఎరిగిన దేవుడు నీకున్నాడన్న విషయాన్ని ఎన్నడూ మరువకు!

దేవునికి మనం నమ్మకంగా జీవించినంత కాలం ఏదీ మనలు ఏమీ చేయజాలదు. **నమ్మకస్తునికి దీవెనలు మెండుగా కలుగుతాయి.** సామెతలు 28.20. **ఐశ్వర్యమును, గొప్పతనమును నీవలన కలుగును, నీవు సమస్తమును ఏలువాడవు, బలమును పరాక్రమమును నీ దానములు, హెచ్చించువాడవును, అందరికి బలము ఇచ్చువాడవును నీవే!** 1 దినవృత్తాంతాలు 29.12

నూతన సంవత్సర శుభములు మీకు సమృద్ధిగా కలుగును గాక! ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను మీరు అధిరోహించుదురు గాక! మీ జీవితాల్లో ఉన్న ప్రతి అవసరత తీర్చబడును గాక! ప్రభువు మీకు మంచి ఆరోగ్యాలను ప్రసాదించును గాక! ఐశ్వర్యమిచ్చే యెహోవా ఆశీర్వాదము సంవత్సరాదినుండి సంవత్సరాంతము వరకూ మీపై ఉండును గాక!

ప్రభువు సేవలో మీ సోదరుడు

**దేవ దండల**

## పాత స్పందన మాస పత్రిక కాపీలు కావాలి !

స్పందన ఆఫీసులో ఉన్న పాత స్పందన కాపీలు కొన్ని చెదలు పట్టడం, ఎక్కువ వాడటం వలన పాడయిపోయినవి. అయితే కొందరు పాఠకులు స్పందనలను చాలా జాగ్రత్తగా భద్రం చేసుకుంటారు. అలాంటి వారి వద్ద నుండి ఈ పత్రికలు కోరుతున్నాము. ఈ పత్రికలన్నీ స్కాన్ చేసి కంప్యూటర్‌లో భద్రము చేయాలని ఆశిస్తున్నాము. అందు వలన మీ వద్ద పాత స్పందనలు ఏ, ఏ సంవత్సరాలవి ఉన్నాయో స్పందన ఆఫీసుకు ఉత్తరం రాయండి. లేదా ఫోన్ చేసి వివరాలు చెప్పండి. మేము మిమ్మును అడిగిన తరువాత మాత్రమే వాటిని మాకు పంపండి. ఎందుకంటే ఒకే కాపిని అనేకమంది పంపించే ప్రమాదం ఉంది, అవి స్కాన్ చేసి తిరిగి మీకు మరలా పంపుతాము. మీకు మంచి బహుమతి కూడా అంద జేస్తాము.

*స్పందన, ఇ. యస్. ఐ హాస్పటల్ రోడ్,*
*గుణదల, విజయవాడ 520 004 ఫోన్ 9490113300*



\- ఆచార్య ఆరార్కే

# హృదయ శుద్ధి

**"హృదయశుద్ధి గలవారు ధన్యులు. వారు దేవుణ్ణి చూస్తారు."** మత్తయి 5:8

ఈ లోకంలో మనం రోజుకు 24 గంటలు పరిశుద్ధంగా జీవించటం సాధ్యమా? అది అసాధ్యమైతే దేవుడు మనకు ఈ ఆజ్ఞ ఇస్తాడా? లేవియకాండం 19:2 ఏమంటోంది. ***మీరు పరిశుద్ధులై ఉండాలి. మీ దేవుడనైన నేను పరిశుద్ధుడనై ఉన్నాను కదా!***

## పరిశుద్ధ జీవితం

ఇంతకు పరిశుద్ధులవడం అంటే అర్థం ఏమిటి? పరిశుద్ధ జీవితం దేవుని కోసం ప్రత్యేకించబడిన జీవితం. దేవుని స్వభావం పరిశుద్ధత. దేవుడు తనకోసం ప్రత్యేకించుకున్నవారు పరిశుద్ధులై ఉండాలి. మంచిపనులు చేస్తే పరిశుద్ధులం అవుతామా? అలా జరుగదు. చెడ్డ మనుషులు కూడా దానధర్మాలు చేసేవారు ఎందరో ఉన్నారు. బైబిలు ఏమి చెప్తోంది? క్రీస్తునందు మనము పరిశుద్ధులమవుతాము. అనగా దేవుడు మనలను పరిశుద్ధులను చేస్తాడు. మనం విశ్వాసులం గదా! విశ్వాసాన్ని బట్టి రక్షించబడ్డాము. అలాగే రక్షింపబడి అదే విశ్వాసాన్ని బట్టి పరిశుద్ధులమవుతాము. క్రమేణా పరిశుద్ధతలో ఎదుగుతాము. ప్రభువుతో కలిసి జీవిస్తాము. రానురాను ప్రభువులాగా ఉండడంలో మనకు అభివృద్ధి కలుగుతుంది.

## దేవుని పరిశుద్ధత

2 కొరింథీ 3:18 ***మనమందరము ముసుగులేని ముఖంతో ప్రభువు యొక్క మహిమను అద్దంవలే ప్రతిఫలింపచేస్తూ మహిమనుండి అధిక మహిమను పొందతూ ప్రభువైన ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుతూ ఉన్నాము.*** అనగా ఆత్మ అయిన ప్రభువు మనలను మారుస్తున్నాడు. మనం పొద్దస్తమానము ప్రభువు వైపు చూస్తూ ఉండాలి. ఆయననే తలంచాలి. ఆయనను గురించే చదవాలి. ఆయనకు ప్రార్థన చెయ్యాలి. ఆయన మాదిరిని మనం స్వంతం చేసుకోవాలి. అప్పుడు ఆయనలాగా క్రమేణా మారుతూ ఉంటాము. ఆయనలాగా తలంచుతాము. ఆయన



లాగా పనిచేస్తాము. ఎందుకు? ఆయన మనలను ప్రత్యేకించుకున్నాడు గనుక. ఇది వేషధారణ కాదు. అనుకరణ కాదు. ఇది దేవుని బిడ్డల సహజాతం. ఇది దేవుని పరిశుద్ధత.

## క్రైస్తవ పరిపక్వత

ప్రియ సోదరీ సోదరులారా! మోసపోవద్దు. నీవు క్రీస్తు విశ్వాసివైతే నీ ఉద్దేశ్యాలు, నీ కోరికలు మారిపోతూ ఉంటాయి. యేసుకు నీవు మరీమరీ సన్నిహితమవుతావు. పరిశుద్ధత క్రైస్తవ విశ్వాసులలో ఎడతెగక ప్రవర్తిల్లే ప్రక్రియ. అందుకే కొండమీద ప్రసంగిస్తూ ప్రభువు అన్నాడు. **"హృదశుద్ధిగలవారు ధన్యులు. వారే దేవుణ్ణి చూస్తారు."** పరిశుద్ధత దేవుడి నుండి వస్తుంది. ప్రభువులాగా ఉండడం అంటే పరిశుద్ధమైన వ్యక్తిత్వాన్ని అలవరుచుకోవడం. ఈ జీవితంలో సంపూర్ణ పరిశుద్ధత మనకు సిద్ధించక పోవచ్చు. కానీ అది మన ఎడతెగని కోరిక. ఉత్కంఠ, వాంఛ. క్రైస్తవ పరిపక్వత పరిశుద్ధ జీవితంలో కనపడుతుంది. బాధ్యత నెరిగిన దేవుని బిడ్డలు పరిశుద్ధతను ప్రేమిస్తారు. పరిశుద్ధత ఊహకాదు. అందుకోలేని గురికాదు. అది ప్రయోగాత్మకమైన లక్షణం. పరిశుద్ధతలో పరిపక్వత వచ్చినట్లు గుర్తులు కనపడతాయి. వారు తమ స్వంత ప్రయోజనాలను ఎక్కువ మనస్కరించరు. ఇతరులకు ఎలా సాయపడలా అని అవకాశాల కోసం వెతుకుతూ ఉంటారు. ఈ లోకంలో ఒకరికొకరు కీడు చేసుకునేవారు ఎందరో ఉన్నారు. అలాంటి ధృక్పధాన్ని నిరోధించాలి. పరలోకపు తండ్రి తన బిడ్డలలో తన పోలికలు చూచి ఆనందిస్తాడు. మనము క్రీస్తుకు ఏజెంట్లం. రాయబారులం. ఆయన ఉద్దేశ్యాలను నెరవేర్చడానికి ఈ లోకంలో కృషి చేస్తున్నాం.

## పవిత్ర హృదయం

అపొస్తలుడైన తన ఆధ్యాత్మిక కుమారుడైన తిమోతికి ఉత్తరం రాస్తూ అన్నాడు. (1 తిమోతి 1:5) 'ఉపదేశ సారము ఏదనగా పవిత్ర హృదయం నుండి మంచి మనస్సాక్షి నుండి నిష్కపటమైన విశ్వాసమునుండి కలిగే ప్రేమ.' ఇక్కడ మూడు ముఖ్యమైన జ్ఞానేంద్రియాలు ఉన్నాయి. పవిత్ర హృదయం అనగా హృదయ శుద్ధి. ఇది లేకపోతే దేవుడు కనబడడు. మంచి మనస్సాక్షి మనలో ఉండి మనకు యుక్తా యుక్త విచక్షనను బోధించే ''అలారం''. అది గణ గణ మోగుతుంది. అలాగే మన విశ్వాసానికి కర్త యేసు. దానిని కొనసాగించేవాడు యేసు. విశ్వాసం మనది. కృప ఆయనది. ఈ మూడు బిందువులు కలిసినప్పుడు మనలోకి పరిశుద్ధాత్మ ప్రేమను కుమ్మరిస్తాడు. ఇంతకంటే మనకు కావలిసింది ఏమున్నది. యేసు ప్రభువు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు. ప్రజల చేత పరిచారం చేయించుకోటానికి కాదు ప్రజలకు పరిచారం చేయడానికి అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనంగా తన ప్రాణం ఇవ్వడానికి వచ్చాడు. యేసు ప్రభువుకు ప్రజలంటే ఎంతో ప్రేమ. ప్రాణం పెట్టేటంత ప్రేమ.

మారుమనస్సు, విశ్వాసం, ఆత్మనింపుదల, పరిశుద్ధత అనే సంస్కారాలను ఆచరించమని చెప్పండి. రక్షణకు ఏది అవసరమని ప్రభువు చెప్పాడో అదికాక మరింకేదో కావాలని చెప్పటం తప్పు. అపోస్తులుల బోధలో మనం ఎడతెగక ఉండాలి. ఇది క్రీస్తునందలి సరళత. యేసు పాపులకు రక్షకుడు. అదే సమయంలో ఆయన సంఘానికి శిరస్సు. సంఘ సంస్కారాలన్నింటికి ఆయన ప్రభువు. ఆయనే పాపుల స్నేహితుడు. ప్రభువు తన ఆధిక్యాన్ని, ఆధిపత్యాన్ని ఎవరికీ ఎప్పుడు బదిలీ చేసి ఉండలేదు. యేసే రక్షించే విశ్వాసానికి కర్త దాన్ని కొనసాగించేవాడు. ముగింపులో కొన్ని సలహాలు చెప్పనివ్వండి. దేవుని వాక్యం మీలో సమృద్ధిగా నివసించేటట్లు చూచుకొనండి. ప్రతిరోజు బైబిలు దీక్షగా చదవండి. బైబిలులో ఎక్కడ ఏముందో ప్రతి క్రైస్తవుడికి క్షుణ్ణంగా తెలియాలి. పరిశుద్ధాత్మ నడుపుదలకు లోబడాలి. క్రైస్తవులు చాలామంది మోసపోతున్నారు. దేవుని ఆత్మ ఖడ్గంతో సాము చెయ్యటం నేర్చుకోండి.

మత్తయి 6:10 మన ధ్యేయం. పరలోకరాజ్యం మనది. దేవుని నీతికోసం అవసరమొస్తే ప్రాణాలైనా అర్పిస్తాం. గనుక దేవుని బిడ్డలారా! మనసా వాచా పరిశుద్ధతను పాటించండి. మురికి జోలికి పోవద్దు. కాళ్ళూ చేతులూ శుభ్రంగా ఉంచుకున్నట్లు హృదయాలను కూడా పవిత్రంగా ఉంచుకుందాం. దైవాశీస్సులు. ఆమెన్.



- డా॥ దేవసహాయం దండల

# సర్వశక్తిగల దేవుడు

నూతన సంవత్సరంలో చాలా మంది మంచి తీర్మానాలు చేసుకుంటారు. అది చాలా మంచి అలవాటు, అయితే ఆ తీర్మానాలను ఖచ్చితంగా అమలు చేయాలి అలా కాని పక్షంలో కొంత కాలానికి ఏ తీర్మానము తీసుకోటానికి శక్తి హీనులవుతారు. అది మన ఆధ్యాత్మిక జీవితాలకు కూడా ఎంతో నష్టాన్ని కలిగిస్తుంది. నీ ప్రతి తీర్మానాన్ని ముందుగా దేవునికి సమర్పించి ఆత్మ దేవుని సాయాన్ని మనం అభ్యర్ధించాలి.

దేవుని వాక్యంలో మనం చదువుతున్నట్టు అపో. కార్య. 1.8 **అయిననూ పరిశుద్దాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందుతారు.** దేవుని మహిమార్ధమై మనం తీసుకునే ప్రతి తీర్మానంలో ప్రభువు తన శక్తిని మనకు ప్రసాదిస్తాడు.

## పూర్ణశాంతి

యెషయా 26.31 **ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని పూర్ణ శాంతి గల వానిగా కాపాడుతావు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.** మన స్వంత తలంపులు, ఉద్దేశ్యాలు, మన భక్తి జీవితం, వీటి మీద కాదు మన దేవుని మీద ఆధారపడటం నేర్చుకోవాలి. అనుదిన జీవిత యాత్రలో మన మనశ్శాంతిని దొంగిలించటానికి శత్రువు సైతాను ఎంతగానో ప్రయత్నం చేస్తాడు. అనుకోకుండా వచ్చే తుఫాన్‌లాగా జీవితంలో ఎదురయ్యే విషయాలు హృదయాన్ని బద్దలుచేస్తాయి. అనేకమంది ప్రియులు ప్రార్ధనా సాయాన్ని కోరేటప్పుడు వారు చెప్పే విషయాలు, ఒకదాని తరువాత ఒకటి కష్టాలు, శ్రమలు, ఒక విపత్తు తరువాత మరో విపత్తు వచ్చి వారి జీవితాలను నాశనం చేస్తుంటాయి. కొందరికి ఆరోగ్య సమస్యలు, కొందరికి ఆర్ధిక సమస్యలు, మరి కొందరికి పిల్లలు సమస్యలు వారు జీవితాల్లో ఉన్నత స్థితిలోనికి రాలేక పోవటం, వైఫల్యాలు, చెప్పలేని బాధలు చాలా మందిని ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. వీటన్నిటికి సులువైన పరిష్కారం ఒకటి సైతాను చూపుతాడు – అదే ఆత్మ హత్య. చాలామంది సైతాను మాటలకు తలొగ్గి ఆత్మహత్యలకు ప్రయత్నిస్తుంటారు.

కాని దేవుని వాక్యం సెలవిచ్చే మాట **సమస్త జ్ఞానానికి మించిన దేవుని సమాధానం** మనకున్నదని ఎన్నడూ మరువకూడదు.



**హృదయపూర్వకంగా ఆయన్ను వెదికేవారికి** ఆయన ఎల్లప్పుడూ తన శాంతిని, సమాధానాన్ని ప్రసాదిస్తుంటాడు.

### మన పక్షానుండే దేవుడు

రోమా 8.31 **దేవుడు మన పక్షమునసుండగా మనకు విరోధి ఎవ్వడు?** మనం జీవించే ఈ లోకం దుష్టలోకం. దుష్టులైన చెడ్డతరము వారు ఈ ప్రజలు. ఈ తరం ప్రజల లక్షణాలు వాక్యంలో ఎన్నో మనం చదువుతున్నాము. 2 తిమోతి 3. 1-5. ఇలాంటి ప్రజలు మధ్య మనం జీవించేటప్పుడు తప్పకుండా ఎన్నో సంఘర్షణలను మనం ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన శ్రేష్టమయిన విషయం, సర్వశక్తి కలిగిన దేవుడు మనకు తోడుగా ఉన్నాడు. ఆయన మన పక్షమున యుద్ధం చేస్తాడు. మనం దేనికీ చింతించాల్సిన పనిలేదు. దావీదుకు దేవుడు తోడైయున్నాడు. అందువలననే భయంకురుడైన గొల్యాతును అవలీలగా హతమార్చాడు. ఇదే సత్యం మన జీవితాలకు కూడా వర్తిస్తుంది. జీవితంలో నీవెదుర్కొనే సమస్యలు ఓ పెద్ద కొండలాగా లేదా గొల్యాతులాగా కనిపించ వచ్చు. అయితే నీ దేవుడు నీ పక్షమున ఉన్నాడు. అదే జీవితంలో మన విజయ రహస్యం!

### కన్నీరు తుడిచే దేవుడు

యెషయా 25.8 **ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖము మీది బాష్ప బిందువులను తుడిచివేయును. భూమిమీద నుండి తన జనుల నిందను తీసివేయును.**

నాకు తెలిసిన కుటుంబం ఉంది. ఆ కుటుంబంలో పరిస్థితులు చాలా బాగున్నాయి. అందరూ సంతోషంగా ఉన్నారు. పిడుగుపడినట్టు ఆ కుటుంబంలో ఓ కఠోర వార్త. ఆ కుటుంబ యాజమాని చనిపోయాడు. ఊహించని ఈ ప్రమాదం ఆ కుటుంబాన్ని అతలాకుతలం చేసింది. కుటుంబంలోని ప్రతి వ్యక్తి గుండెలు బద్దలయ్యాయి. కన్నీరు మున్నీరుగా ఆ ఇంటివారందరూ ఏడుస్తున్నారు. ఆ కష్టాన్ని భరించటం ఎలా? ఎవరు వారిని ఆదరించ గలరు? **మన దేవుడు కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణ అనుగ్రహించే దేవుడు,** ఆయన ఆదిరించినట్టు మరెవ్వరూ ఆదరించ లేరని గుర్తుంచుకోవాలి. 2 కొరింథి 1.3. కీర్తన 91. 15 ప్రకారం ఆయనే మనకు ఆదరణ, ఓదార్పు దయచేస్తాడు

### సణగ కూడదు

రోమా 9.20. ***నన్నెందుకీలాగు చేసితివని రూపింపబడినది రూపించిన వానితో చెప్పునా?*** చాలా సార్లు మన పొరపాట్లకు ఇతరులను నిందిస్తూ ఉంటాము. చాలాసార్లు ఇతరుల తప్పులను లెక్కించటంలో శ్రద్ధ కలిగి యుంటాము.

ఆదాము హవ్వలో ఏదెను తోటలో నివసించేటప్పుడు ఆయన వారికి నిజమైన స్నేహితుడు, అనుదినము వారు నడువవలసిన మార్గము వారికి తెలియజేసే దేవుడు, వారి పోషకుడు. దేవుని వాక్యాన్ని మనం జాగ్రత్తగా చదివితే గమనిస్తాము, వారు **ఆయన అడుగుల చప్పుడును** కూడా గుర్తించగలిగినంత సన్నిహితులు. దేవుడు వారితో ముఖాముఖిగా మాట్లాడాడు. దేవుని సన్నిధిని ఎంతగానో అనుభవించే వీరు అపవాది మాటలకు లోబడి దేవుని విషయాల్లో తప్పిపోయారు, తద్వారా దేవునితో ఉన్న ఆ శ్రేష్టమయిన సహవాసం కోల్పోయారు.

మన ప్రభువు శోధించబడిన సంధర్బంలో ఆయన అపవాదిని ఓడించిన తరువాతనే దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేశారు.

దేవుడు నన్ను విడిచిపెట్టాడు అంటూ కొందరు దేవుడి మీద నేరం మోపుతారు. ఆయన మనల్ని ఎన్నడూ విడిచిపెట్టే దేవుడు కాదు. **గర్భమున పుట్టిన బిడ్డను తల్లి కరుణించక పోవచ్చు, తల్లిదండ్రులు విడువ వచ్చు** అయితే నీ దేవుడు ఇమ్మానుయేలు, ఆయన ఎల్లప్పుడూ నీకు తోడుగా ఉండే దేవుడు.

### విజయమిచ్చే దేవుడు

2 కొరింథి 2.14 **క్రీస్తునందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రములు.** అయితే మన తప్పిపోయిన పరిస్థితులను దేవుడు మన మేలు కోసం మారుస్తాడు. వైఫల్యాలు ద్వారా....

1) అణుకువ నేర్చుకుంటాము
2) జ్ఞానవంతులుగా చేస్తాయి.
3) దయగల వారిగా చేస్తాయి.
4) పవిత్రులనుగా చేస్తాయి
5) ఒకరి మీద ఒకరం ఆధారపడేట్టు చేస్తాయి.

**దేవునికి స్తోత్రాలు.**



ఆర్.ఎలూజై

# ఆరంభం అద్భుతంగా ఉండాలంటే!

కోటి ఆశల పల్లకిలో, శతకోటి వెలుగులను, వెదజల్లుతూ వచ్చే క్రొత్త సంవత్సరానికి, కొంగొత్త విధంగా స్వాగతం పలికేందుకు, ప్రపంచదేశాల ప్రజానీకమంతా చేసే సన్నాహక ఉత్సవాలు, ప్రతిఏడూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంటాయి.

మిరుమిట్లు గొలిపే మతాబుల వెలుగుల్లో, నూతన వత్సర వేడుకల్ని, వైభవంగా జరుపుకునేందుకు 'సిడ్నీ' నగరంలో ఏటా 10–15 లక్షలమంది హాజరవుతారని ఒక అంచనా. 'టైమ్స్ స్క్వేర్' లోని గోళాకారపు బంతి, పాతవత్సరపు చివరి నిముషంలో క్రిందకు కదలడం, అది క్రిందకు చేరేసరికి పన్నెండవ గంట కొట్టడం, బాణసంచా పేలుళ్ళతో క్రొత్త వత్సరపు వేడుకలు ప్రారంభం కావడం, 'న్యూయార్క్' నగరంలో ఇంచుమించు పది లక్షలమందిని ఆకట్టుకుంటుందంటారు. మరి 'రష్యా' దేశపు అధ్యక్షుడు సంవత్సరపు చివరి క్షణాల్ని లెక్కిస్తూ, పాతవత్సరాన్ని ముగించడం, క్రొత్తవత్సరాన్ని ఆరంభించడం, 'దక్షిణ కొరియా' ఔత్సాహికులు దేశపు తూర్పు తీరాలకు తరలి వెళ్ళడం, సూర్యుని తొలి కిరణాల తోడుగా క్రొత్త వత్సరాన్ని అందుకోవడం లాంటివన్నీ జనుల భిన్న అభిరుచులకు అద్దం పడతాయి.

ఆ మాటకొస్తే, ఫిలిప్పీన్స్‌లో అతి భీకరమైన శబ్దాలు చేస్తూ బాణాసంచా వెలిగించినా, అలా చేస్తే దురాత్మలు పారిపోతాయని భావించినా, తద్వారా క్రొత్త ఏడాదిలో సరిక్రొత్త అదృష్టం కలిసివస్తుందని ఆశించినా, డబ్బాల్లో నాణేల్ని గిలకరించినా, అలా చేస్తే ఆ ఏట ధనలాభం కలుగుతుందని భావించినా, ఎన్ని చేసినా మరెన్ని చేసినా, అందలాన్ని అందుకోవాలని అభిలషిస్తూ ఆశల పల్లకిలో చేసే ఆకాశ యానమే ఈ నూతన సంవత్సర ఎదుర్కోలు సంబరాలు.

ఇన్ని భిన్నత్వాల నడుమ, ప్రపంచ ప్రజానీకమంతా, ఎంతో ఉత్సాహంగా, నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు



సిద్ధపడుతూంటే, క్రైస్తవుడు మాత్రం పాత, క్రొత్త సంవత్సరాలలని ప్రాముఖ్యమైన ఘట్టాలకు మందిరాన్నే వేదికగా చేసుకోవడం, దేవుని స్తుతిస్తూ ఆరాధిస్తూ పాతవత్సరాన్ని ముగించడం, తిరిగి క్రొత్త వత్సరాన్ని కూడా ప్రభుని సన్నిధిలోనే ప్రారంభిచడం, పరులకు కాస్త ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది, కానీ ప్రభుని పాదాల చెంత పరవశించే వారికి మాత్రం అది అద్భుతమైన అనుభవాల్నే మిగుల్చుతుంది.

నిజానికి పాత క్రొత్త సంవత్సరాల నడుమ ఇతిమిద్ధంగా చెప్పగలిగే, ముగింపు, ప్రారంభ అవధులేమీ లేవనీ, ఒక సంవత్సరపు అధ్యాయపు ముగింపులోనుంచే, మరో సంవత్సర అధ్యాయం ఆరంభమవుతుందని, అసలు ఈ లోకంలో (జీవించినంత కాలం) ఏ దశకూ/ప్రక్రియకూ ముగింపు లేనేలేదని, ఒక ముగింపు మరో ప్రారంభానికి నాంది అని తాత్వికులు ఏనాడో తేల్చి చెప్పేశారు. అయితే ఆ నూతన అధ్యాయపు ఆరంభం అద్భుతంగా ఉండాలనుకుంటే మాత్రం అందుకు పాటించాల్సిన విధివిధానాలేంటో దైవగ్రంథం తేటగానే తెలియజేస్తుంది.

సంతులేని స్త్రీగా పేరుపడిన హన్నా, ఏటేటా దేవునిమందిరమునకు పోవుచూ, ప్రార్థన చేయుచు (1 సమూ 1:7-10) యెహోవా సన్నిధిని మ్రొక్కుబడి చేసుకోవడం, వాగ్దానాన్ని పొందుకోవడం (17 వ) కుమారుని పొందుకోవడం, (20 వ) తిరిగి సమూయేలును దేవునికి ప్రతిష్ఠిస్తూ (28 వ) తన మాటను నిలుపుకోవడంతో పాటు, కృతజ్ఞత తెలుపుకోవడంతో, అధిక సంతానవంతురాలైన (1సమూ 2:21) వృత్తాంతాన్ని గమనిస్తే, స్తుతి చెల్లించడమే మేలు పొందుకోవడానికి ప్రారంభమని అర్థమవుతుంది. దేవుని కిచ్చిన మాట నిలబెట్టుకోవడమే, మానవ జీవితాన్ని మధురమయంగా మార్చివేస్తుందనీ అర్థమవుతుంది.

ఇక మోయాబీయురాలైన రూతు విషయానికొస్తే, **'నీ జనులే నా జనులు, నీ దేవుడే నా దేవుడు'** (రూతు 1:16) అంటూ ఆమె తీసుకున్న తీర్మానమే ఆ చారిత్రక తీర్మానంలో ఆమె నిలిచియున్న విధానమే, ఆమెను ప్రభుని చరిత్రలో ఒక ప్రముఖ పాత్రగా నిలిపాయనీ అర్థమవుతుంది. అన్యరాలైనా సరే, దేవుని ప్రజలకు మేలు చేయ నిశ్చయించుకొని, ఆలాగుననే జరిగించిన రాహాబు, తనతోపాటు, తన కుటుంబీకులనూ రక్షించుకుంది. (యెహోషువ 2) యేసు వంశావళిలో చిరస్మరణీయమైన స్థానాన్ని పొందింది. దైవంపై ధ్యాసే లేని యాకోబు, దర్శనంలో దేవుడు మాట్లాన తర్వాత (ఆది 28:13) ఆయనకు ఆ స్థలంలో మందిరాన్ని కట్టిస్తానంటూ, పదియవ వంతు చెల్లిస్తానంటూ తీర్మానాలు చేసుకోవడం, ఆశీర్వాదాలు పొందుకోవడం, ఆ తర్వాత అక్కడ బలిపీఠాన్ని కట్టించడం (ఆది 33:20) మొదలైనవన్నీ అతని జీవితంలోని మధురమయ సన్నివేశాలు.

పై వృత్తాంతాలన్నింటినీ ధ్యానిస్తుంటే, కృతజ్ఞత చెల్లించడం ద్వారానే కృపను పొందుకోవడం సులభసాధ్యమనీ, స్తుతి చెల్లిస్తూ, ప్రభుని తలుస్తూ, ఆయనకై తీసుకున్న నిర్ణయాలలో నిలిస్తేనే, విశ్వాసయానంలో ముందుకు చలిస్తామనీ, అనునిత్యం ఆయన సాన్నిహిత్యంలోనికి అడుగులు వేస్తామనీ అర్థమవుతుంది.

"All is well that ends well" అనీ, "A good begining makes a good ending" అనీ కవులు ఎందుకు ఉద్ఘాటించారో గానీ, ఏ ప్రక్రియకైనా ఆద్యంతాలు అద్భుతంగా ఉండాల్సిందేనని చెప్పకనే చెప్పారు. అలాగైతే, స్తుతి చెల్లించడమే పాతవత్సరానికి మంచి ముగింపు. క్రొత్త తీర్మానాలలో నిలుస్తూ, ప్రభుని కిచ్చిన మాట నిలుపుకోవడమే క్రొత్త వత్సరానికి మంచి ఆరంభం. కాలప్రవాహంలో అట్టి అద్భుతమైన ఆద్యంతాలను ప్రతీ ఏటా మనకు అనుగ్రహించు ఆద్యంతరహితుని ఆరాధిస్తూ నూతన వత్సరాన్ని ప్రారంభిచే ఓ విశ్వాసీ! నీ ఆశయ సాధనలో కావాలి ప్రభువే నీ సహవాసి!



పాస్టర్ గుండాబత్తిని దేవదానం

# క్రొత్తగా చేసుకోవలసిన పాతవి

1. మనము ఒకదానిని క్రొత్తగా కొంటే – అది కొంత కాలానికి పాతదై పోతుంది. కొన్ని పాడైపోతాయి.

2. పాతవాటిని కొందరు పారేస్తారు, కొందరు అమ్మేస్తారు, కొందరు అవిలేని వారికి దానము చేస్తారు.

3. మనము కలిగియున్నవాటిలో కొన్నిటిని జీవితాంతము ఉంచుకొంటాము. ఎంత పాతబడ్డ పారేయం.
ఉదాహరణకు – పదేళ్ళ క్రితం పెండ్లి చేసికొన్న భార్య – పాతబడిందని పారేయము, లేక వదిలేయం.
తల్లిదండ్రులకు 60 యేళ్ళు వయసు వచ్చిందని, వారు పాతబడ్డారని వదిలేయము.

4. మనము కలిగియ్యున్న వాటిలో పారేయడానికి పనికొచ్చేవి కొన్ని ఉన్ననూ – కొన్నిటిని వదిలేయకూడదు. అవి ఎంత పాతబడినను – పారేయకుండా తిరిగి వాటిని క్రొత్తవాటిగా చేస్తుండాలి.

5. పాతవాటిని క్రొత్తగా చేయడాన్ని – రిన్యూ (Renew) చేయడమంటారు. ఉదాహరణకు – పాస్‌పోర్టు పాతదైపోయిందనుకో – దానిని పారేయకూడదు – రీన్యూ చేసికోవాలి. పాతదైనదని పాస్‌పోర్టు పారేస్తే – ఇక ఎన్నటికి పొందలేము.

6. మానవ జీవితములో – క్రొత్తవాటికన్నా – పాతవాటికన్నా – పాతవాటిని క్రొత్తవాటిగా చేసికోవలసినవే చాలా ప్రాముఖ్యము. వాటిని ఎప్పుడు పాతబడి పాడవకుండ – రిన్యూ (Renew) చేసికొంటు ఉండాలి.

7. మానవులకు ఎక్కువగా – క్రొత్తవాటి మీదనే ధ్యాసుంటుంది. క్రొత్త సంవత్సరము, క్రొత్త బట్టలు, క్రొత్త వస్తువులు, క్రొత్త వంటలు, క్రొత్త మిత్రులు మొదలగువాటి మీదనే ధ్యాస కలిగియుంటారు. క్రొత్తగా చేసికోవలసిన పాతవాటిని పట్టించుకోరు.

8. 2011లో – క్రొత్తగా చేసికోవలసిన పాతవాటిని మీముందుంచుచున్నాను.

i) కీర్తన 51:10

దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము, నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.

దావీదు పాపములో పడ్డాడు. నాతాను ప్రవక్త ద్వారా దేవుడు దావీదును మందలించారు. అప్పుడు దావీదు తన హృదయాన్ని ఆత్మను తిరిగి రిన్యూ (Renew) చేయమని దేవుడిని అడుగుచున్నారు.

మనము పాత సంవత్సరములో – ఎక్కడెక్కడ పాపములో పడ్డామో – అవన్నీ జ్ఞాపకము చేసికొని – తిరిగి మనస్సాక్షిని రిన్యూ చేసికోవాలి.

ii) యెషయా 40:31

యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు



పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

మన జీవిత సమరములో - కొన్నిసార్లు బలహీనపడడం సహజం. దేవుని సన్నిధిలో కనిపెట్టి ప్రార్థన చేసికొని, ఆత్మీయ బలమును తిరిగి రిన్యూ చేసికోవాలి.

**iii) హెబ్రీ 12:3**

మీరు అలసటపడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.

క్రొత్త సంవత్సరములో ప్రవేశించేటపుడు - పోగొట్టుకున్న ఆత్మ బలమును రిన్యూ చేసికోవాలి. విశ్వాసయాత్రలో మనము బలహీన పడినపుడు - సిలువను ధ్యానించుకొని మన విశ్వాసాన్ని రిన్యూ చేసికోవాలి. ఇక్కడ రిన్యూ అనే పదము లేకున్నా అర్థము అదే.

**iv) యెషయా 41:1**

ద్వీపములారా, నా యెదుట మౌనముగా నుండుడి జనములారా, నూతనబలము పొందుడి. వారు నా సన్నిధికి వచ్చి మాటలాడవలెను వ్యాజ్యెము తీర్చుకొనుటకు మనము కూడుకొందము రండి.

దేవుని సన్నిధిలో కనిపెట్టుకొని యుండుట ద్వారా మన బలాన్ని రిన్యూ చేసికోవాలి.

**v) విలాప 5:21**

యెహోవా, నీవు మమ్మును నీతట్టు త్రిప్పినయెడల మేము తిరిగెదము మా పూర్వస్థితి మరల మాకు కలుగజేయుము.

మనము ప్రభువును నమ్ముకొన్న క్రొత్తల్లో ఎంత భక్తి, ఆసక్తి కలిగియుండే వాళ్ళమో - దాన్ని గుర్తుంచుకొని, ఏయే పరిస్థితులలో ఎలా దిగజారిపోయామో గ్రహించుకొని ప్రభువు వైపు తిరిగి - తొలి ఆసక్తిని రిన్యూ చేసికోవాలి.

**vi) హెబ్రీ 6:4-6**

ఒకసారి వెలిగింపబడి, పరలోకసంబంధమైన వరమును రుచిచూచి, పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతనపరచుట అసాధ్యము.

విశ్వాసమందు భ్రష్టులైనవారు - ఒకప్పుడు ఎలా మారుమనస్సు పొందారో ఆ మారుమనస్సును రిన్యూ చేసికోవాలి.

**vii) 2 దినవృ. 15:8**

ప్రవక్తయైన ఓదేదు ప్రవచించిన యీ మాటలు ఆసా వినినప్పుడు అతడు ధైర్యము తెచ్చుకొని యూదా బెన్యామీనీయుల దేశమంతటి నుండియు, ఎఫ్రాయిము మన్యములో తాను పట్టుకొనిన పట్టణములలో నుండియు హేయములైన విగ్రహములన్నిటిని తీసివేసి, యెహోవా మంటపము ఎదుటనుండు యెహోవా బలిపీఠమును మరల కట్టించి...

ఆసా - ఓదేదు ప్రవక్త మాటలను విని, తన దేశములోనున్న విగ్రహాలన్నీ తొలగించి - యెహోవా దేవుని బలిపీఠమును రిన్యూ చేశాడు.

మనము ఒకప్పుడు మంచి ప్రార్థనా పరులముగాను, నిష్ఠగల, భక్తిగల క్రైస్తవులముగాను ఉంటాము. కాలక్రమేణ భక్తిహీనులతో సాంగత్యము చేసి, ప్రార్థనా జీవితమును పోగొట్టుకుంటాము. క్రొత్త సంవత్సరములో తిరిగి ప్రార్థనా జీవితమును రిన్యూ చేసికోవాలి.

**viii) 2 కొరింథి 4:16**

కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు.

ఇహలోక విషయాలలో మనము వెనుకబడి ఉన్నా - అంతరంగ పురుషునిలో ఉండవలసిన - భయభక్తులు, విశ్వాస ప్రేమలు, ప్రార్థన, పరిశుద్ధతలను రిన్యూ చేసికొంటూ ఉండాలి.

**ix) ఎఫెసీ 4:22-24**

కావున మనుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదులుకొని మీ చిత్తవృత్తియందు నూతనపరచబడిన వారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.

మనము పాపములో ఉన్నప్పుడు ఏ పాత స్వభావము కలిగియుండే వాళ్ళమో - ఆ స్వభావము తిరిగి మనలోకి రావడానికి ప్రయత్నిస్తుంది. అందుచేత అలాంటి దానిని రానీయకుండా - మనస్సును ఎప్పటికప్పుడు రిన్యూ చేసికొంటూ ఉండాలి.

**x) కొలస్సీ 3:8-10**

ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీ నోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించు

కొనియున్నారు.

మన ప్రాచీన స్వభావమును ఎప్పటికప్పుడు తుడిచి వేసికొంటే – దేవుని స్వభావమును రిన్యూ చేసికొంటూ క్రీస్తు స్వరూపం మనలో ఏర్పడేలా చూచుకొంటూ ఉండాలి. క్రొత్త సంవత్సరములో మనము కొనుక్కొన్న క్రొత్తవాటియందు ఆనందించడము తప్పులేదు గాని – మనలో పాతబడుచున్న ఆత్మీయ విషయాలను తిరిగి క్రొత్తవిగా చేసుకొని (Renew) సంతోషపడడం చాలా అవసరం.

xi) ప్రకటన 2:3–5

నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును. అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లుచేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను నీయొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును.

మొదటి ప్రేమను రిన్యూ చేసికోమని యేసయ్య ఎఫెసి సంఘమును హెచ్చరిస్తున్నారు.

xii) ప్రకటన 3:1–3

సార్దీస్‌లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము – ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గలవాడు చెప్పు సంగతులేవనగా – నీ క్రియలను నేనెరుగుదును. ఏమనగా, జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము. నీవేలాగు ఉపదేశము పొందితివో యేలాగు వింటివో జ్ఞాపకము చేసికొని దానిని గైకొనుచు మారుమనస్సు పొందుము. నీవు జాగరూకుడవై యుండనియెడల నేను దొంగవలె వచ్చెదను; ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు.

సార్దీసులోనున్న సంఘముతో కూడా – చావనైయున్న వాటిని బలపరచుమని, తొలిదినాలనాటి మారుమనస్సు, క్రైస్తవ నడవడికలను రిన్యూ చేసికోమని ప్రభువు హెచ్చరిస్తున్నారు.

ప్రకటన గ్రంథమందలి వచనాలలో రిన్యూ అనే పదము లేకున్నను – అర్థము అదే.

9. మనము క్రొత్త సంవత్సరములో ప్రవేశించేముందు రిన్యూ చేసికోవలసినవి **1.హృదయము 2.మనస్సు 3.బలము 4.విశ్వాస బలము 5.తొలిదినాలభక్తి 6.ప్రార్థనా జీవితము 7.అంతరంగ పురుషునిలో దైవస్వభావాన్ని 8.దేవుని స్వరూపాన్ని 9.తొలిప్రేమను 10.దేవుని కార్యాలను**

★★★★★


# అత్యుత్తమ సువార్తకు – ఉత్తమ గ్రంథాలు

## గుండాబత్తిని రచనలు

| | | |
|---|---|---|
| 1. | వేదాలలో యేసుప్రభువు దర్శనం (తెలుగు) | 150/– |
| 2. | బైబిలు గ్రంథ విశిష్టత | 35/– |
| 3. | మతమార్పిడి వాస్తవమా? | 35/– |
| 4. | పరమ గురువు ప్రభువైన యేసుక్రీస్తు | 30/– |
| 5. | గుండాబత్తిని సామెతలు | 25/– |
| 6. | దివ్య బ్రాహ్మణుడు ప్రభువైన యేసుక్రీస్తు | 25/– |
| 7. | వేదఋషులు తెలిసికొనిన దేవుడు | 25/– |
| 8. | ఇస్లాములో యేసుప్రభువు దర్శనం (తెలుగు) | 150/– |
| 9. | యేసుప్రభువు అల్లాతో సమానుడు | 35/– |

ఈ గ్రంథములు కావలిసినవారు దాని ఖరీదు ఈ క్రింది అడ్రసుకు M.O చేసిన యెడల బుక్ పోస్ట్ ద్వారా పంపబడును.

G.Devadanam
A.P.S.E.B.Colony, Seethammadhara,
VISAKHAPATNAM - 530 013, Andhra Pradesh
Ph. 0891- 2537223, 9885755400
Email: jeevaneeg@yahoo.co.in

లేదా

స్పందన
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520 004

# పాస్టర్స్ క్రిస్మస్



ఏజెన్సీ పాస్టర్స్‌కు డా॥దేవ వాక్యసందేశం



నూతన వస్త్రాలతో దైవసేవకులు



దైవసేవకులకు ప్రభువు నూతన వస్త్రాలు ప్రసాదించారు



ఏజెన్సీ ఎరియాలో ఎన్నో కష్టాలకు శ్రమలకోర్చి వారికున్న సాధారణ స్థితిలో సహితం ప్రభువు సేవను ప్రాణాధికంగా ప్రేమించే "క్రీస్తు పరిచర్యలు" సేవాబృందంతో క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకున్నాము. డా॥దేవగారు మన పరిచర్యల తరుపున వీరందరికీ క్రిస్మస్ కానుకలు అందజేశారు. ప్రభువు సేవలో ఎంతో ప్రయాసపడుతున్న ఈ ప్రియులకు పా॥డిడియస్ మనోహర్‌రాజ్ గారు నాయకత్వం వహిస్తున్నారు. వచ్చే సంచికలో వీరి సేవా వివరాలు పోటోలతో సహా ప్రచురిస్తాము. ప్రభువును ఆయన పనిని ప్రేమించే ఈ పాస్టర్స్ కోసం పాఠకులు ప్రార్థింప మనవి.

గుంటురుజిల్లా సత్తెనపల్లి మండలం పాస్టర్స్ క్రిస్మస్ వేడుకలో వాక్యపరిచర్యకు డా॥దేవగారు ఆహ్వానించబడ్డారు. అధ్యక్షులు రెవ.సుధీర్‌గారు. సేవలో అత్యంత ప్రియులు రెవ.విఆర్కేమూర్తిగారు ప్రేమతో స్వాగతం పలికారు. పా॥బియస్‌రావు ఏర్పాట్లన్నీ చూచుకున్నారు. వాక్యసందేశం ద్వారా దీవించబడ్డామని పాస్టర్లు సాక్ష్యమిచ్చారు. అందరికి బైబిల్ బ్యాగులు మన పరిచర్యల తరుపున బహుకరించడానికి ప్రభువు కృపచూపారు. దేవునికి స్తోత్రాలు.



పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.సుధీర్‌గారు, డా॥దేవ, రెవ.విఆర్కే





పా॥బియస్.రావు, రెవ.సుధీర్, రెవ.వి.ఆర్కే, డా॥దేవ



వాక్యసందేశం - డా॥దేవ



పాస్టర్లందరికీ బైబిల్ బ్యాగులు బహుకరణ

# 'లిటిల్ ఏంజల్స్ హోం' బాలల క్రిస్మసు, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్



క్రిస్మస్ సందేశం - డా॥ దేవ







కొత్త బట్టలు బహూకరిస్తున్న డా॥ దేవ



శ్రీ అరుణోదయ సంస్థల అధినేత శ్రీ యస్వీ శేషగిరిరావు గారు పిల్లలకు కొత్త బట్టలను బహుకరించారు



డా॥ గ్రేస్ వత్సల గారు పిల్లలకు కొత్త బట్టలను బహుకరించారు



డా॥ సుభద్ర గారు పిల్లలకు కొత్త బట్టలను బహుకరించారు



శ్రీమతి దీనమ్మ ఆనందరావు గారు పిల్లలకు కొత్త బట్టలను బహుకరించారు

# ఆత్మీయ అమ్మ

(ఒక సం॥ క్రితం తే.24-12-2009న
మహిమలోనికి ప్రవేశించారు)



పరమ పదించిన
**శ్రీమతి వరలక్ష్మిమూర్తి గారు**

## నీతిమంతులను జ్ఞాపకం చేసుకోవటం ఆశీర్వాదము

(బైబిలు)



2008 సం॥ లో గోవిందపురం
ఇంటి ఆవరణలో ఆరార్కే దంపతులు



లిటిల్ ఏంజల్ హోం పిల్లల పాటలు, స్కిట్‌లు



బ్ర.మధుసూదనరెడ్డిగారి ప్రార్ధన




స్పందన ఆత్మీయ కుటుంబం



లిటిల్ ఏంజల్ హోం బాలల క్రిస్మస్ విందు సమయం

# క్రిస్మసు వారంలో రాత్రివేళలో చలికి దుప్పట్లు, చికెన్‌బిర్యాని భోజనం ప్యాకెట్లు వీధులలో ఉండే నిరుపేదలకు బహుకరించడానికి ప్రభువు కృపచూపారు


ప్రార్థనతో ఈ సేవను ప్రారంభించాము


డా॥దేవ గారితో స్పందన టీమ్


ఈ సేవలో బ్ర.మదుగారు




ఈ చిన్న పిల్లలుకు దుప్పట్లు, భోజనం పాకెట్లు అందిస్తున్న డా॥దేవ





దుప్పట్లు, భోజనం పాకెట్లు అందిస్తున్న డా॥దేవ గారు, పా॥సురేష్‌గారు, బ్ర.ఎఫ్రాయిముగారు





దుప్పట్లు, భోజనం పాకెట్లు అందిస్తున్న బ్ర.ఎఫ్రాయిము, నాని, రమేష్ ఇంకా సహోదరులు







దుప్పట్లు, భోజనం పాకెట్లు అందిస్తున్న లిటిల్ ఏంజల్ హోం చిన్న పిల్లలు, స్పందన టీమ్





దుప్పట్లు, భోజనం పాకెట్లు అందిస్తున్న స్పందన టీమ్

# ఇప్పుడు తెలుగులో లభ్యం!

**హిందీ, కన్నడం, మలయాళం, తమిళ భాషల్లో ఇప్పటికే అందుబాటులో ఉంది.**

ఆధునీకరించబడిన ఆంగ్ల ప్రతితో బాటు మరికొన్ని భారతీయ భాషల్లో కూడా త్వరలో లభ్యం.
అత్యంత ప్రజాదరణ పొందిన మరియు అత్యంత ప్రియమైన అనుదిన ధ్యానమాలిక!!
నలభై భాషల్లోకి అనువదించబడిన ఏకైక గ్రంథం!

# MY UTMOST FOR HIS HIGHEST

## by **OSWALD CHAMBERS**

ధ్యాననిమగ్నుడైన క్రైస్తవునికి, వేదాంత విద్యార్థికి ప్రామాణికమైన అనుదిన ధ్యానమాలిక!
గంభీరభావం మరియు క్లుప్తత ఈ ధ్యానమాలిక ప్రత్యేకత!




**బైబిల్ తర్వాత నా జీవితం మీద అత్యంత ప్రగాఢమైన ప్రభావాన్ని చూపిన ఏకైక గ్రంథం**

– ఛార్లెస్ ఎఫ్ స్టాన్లీ, సీనియర్ పాస్టర్, ఫస్ట్ బాప్టిస్ట్ చర్చ్, అట్లాంటా

**క్రీస్తుతో మన పురోగమనానికి అవసరమైన అంతర్దృష్టికొరకు ఇదోక అమూల్యమైన నిధి!**

– జోని ఎరెక్సన్ టడ

**నా ఉద్దేశంలో క్రీస్తుకు మంచి సేవకుడిగా ఉండకుండా ఈ గ్రంథాన్నెవరూ నిలకడగా చదవలేరు.**

– రూత్ బెల్‌గ్రాహమ్

**చూడండి! ఆస్వాదించండి!**
**ప్రతిని స్వంతం చేసుకోండి!**

ప్రచురణకర్త

**ఇండియన్ ఇవాంజెలికల్ మిషన్, బెంగళూరు**
080–22245256, 22480080
E-mail:
generalsecretary@iemoutreach.org

గౌరవ సలహాదారులు:

**జాన్ టెన్ టెన్**
09745049846,
E-mail: yohankjohn@gmail.com

**కాపీలు కావలసిన వారు –**

**స్పందన, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ - 520 004 ఫోన్ 9490113300**



బ్రదర్.కె.పరమానందం

# నూతన శుభములు

ప్రేమ దయ కృపా కనికరము గల దేవుడు క్రీస్తు యేసుప్రభువు సిలువ రక్తముద్వారా మనలను తన బిడ్డలుగా స్వీకరించి 2010వ సంవత్సరము వరకు కాపాడి సంరక్షించి 2011వ నూతన సంవత్సరములో ప్రవేశపెట్టినందుకు దేవునికి హృదయపూర్వక స్తుతులు సమర్పిస్తున్నాము.

నూతన సంవత్సరములో మన ప్రియులు రక్త సంబంధులు, స్నేహితులు, అనేకులు ఒకరికొకరు తమ ప్రేమ సంతోష శుభాకాంక్షలు తెలియపరచుకొంటారు. ప్రపంచములో అన్ని మతముల వారు నూతన సంవత్సర సంతోషపు వేడుకలు పలువిధాలుగా వెల్లడి చేస్తారు. కొందరు స్నేహితులను Good luck అని, మరికొందరు తమ స్నేహితులను దేవుని దీవెనలు మెండుగా దయచేయుగాక అని, కొందరు పెద్దలు చిన్నవారిని విద్యా ప్రాప్తి, ఉద్యోగ, వివాహ ప్రాప్తియని దీవిస్తారు. ఈ విధముగానే మన స్పందన పాఠకులకు, నూతనసంవత్సర శుభములు, దేవుని దీవెనలు యేసుక్రీస్తు నామమమున అందిస్తున్నాము.

దేవునివాక్యము సంవత్సరమంతయు మనము దేవుని కృపద్వారా ఆనందము, వాగ్దానములు, ఆశీర్వాదములు ఎలా పొందగలవెూ తెలియపరుస్తుంది. కీర్తన గ్రంథకర్త దేవునియందు అనుభవములను మనకు వెల్లడి పరుస్తున్నాడు. ***ఎవనికి యాకోబు దేవుడు సహాయుడగునో, ఎవడు తన దేవుడైన యెహోవా మీద ఆశపెట్టుకొనునో వాడు ధన్యుడు*** (కీర్తన 146:5) ఈ వచన భాగమునందు కీర్తన గ్రంధకర్త యెహోవా దేవుని కలిగియుండుట (రక్షకుని హృదయమందు స్వీకరించి దేవుని బిడ్డగా ఉండుట) వలన ఆనందము పొందగలము. ఎవరు యెహోవా మీద ఆశపెట్టుకొనునో వాడు ధన్యుడు. అనగా నిరీక్షణ కలిగియుండుట వలన, ఆయనపై విశ్వాసమువలన నూతన సంవత్సరములో దేవుని కృపద్వారా మార్పులేని నిజమైన సంతోషము కలిగియుండగలము. దేవుడు మనకు ఆధారమని, కాపాడునని, మనలను అంతము వరకు, ఆయన రాకడ వరకు నడిపించునని విశ్వసించి మన పరలోకపు తండ్రివైపు నిరీక్షణతో చూచుచూ నూతన సంవత్సరములో సాగిపోవుటకు కృప చూపునని తెలుపుచున్నాడు.

అనేక ఆపదలలో శ్రమలలోను, వేదన బాధలలోను పరీక్షా పరిశోధనలలోను దేవుని బిడ్డలను దేవుడు ఏ విధముగా కాపాడి ఆదరించి తన ఆత్మద్వారా వాగ్దానమునలనిచ్చి ధైర్యపరచి, ఆశీర్వదించి నడిపించెనో కీర్తన గ్రంధకర్త దేవుని యందు తనుకు గల అనుభవములను పరిశుద్ధ



గ్రంథములో మనకు తెలియజేసాడు.

పరిశుద్ధ గ్రంథములో కొన్ని వాగ్దానాలు.

**ధన్యులు**

ఆయనను ఆశ్రయించు వారందరు ధన్యులు. (కీర్తన 2:12) క్రీస్తు ప్రభువును రక్షకునిగా అంగీకరించి ఆయనన ఆశ్రయించు వారు ధన్యులు.

**అధికమైన సంతోషము**

అధికమైన సంతోషము నీవు నా హృదయములో పుట్టించితివి. క్రీస్తు రక్షణ ద్వారా మనకు అధికమైన సంతోషము కలుగుతుంది.

**రెక్కల నీడ**

నరులు నీ రెక్కల నీడను ఆశ్రయించుచున్నారు (కీర్తన 36:7) మన శ్రమలలో ఆయన రెక్కల నీడ మనకు తగినది.

**తృప్తి**

నీ మందిరము యొక్క సమృద్ధి వలన వారు సంతృప్తి నొందుచున్నారు. (కీర్తన 36:8) దేవుని మాటలు మనకు తృప్తిని కలుగజేస్తాయి.

**ఆనందప్రవాహము**

నీ ఆనంద ప్రవాహములోనిది నీవు వారికి త్రాగించుచున్నావు. సమృద్ధిమైన దేవుని వాక్యము జీవజలము (కీర్తన 36:8) సమృద్ధియైన దేవుని వాక్యము (త్రాగుట) ధ్యానించుట.

**మేలుతో నింపియున్నాడు**

ఆశగల ప్రాణమును ఆయన తృప్తి పరచుచున్నాడు. ఆకలిగొనిన ప్రాణమును ఆయన తృప్తిపరచు చున్నాడు. ఆకలిగొనిన ప్రాణమును మేలుతో నింపియున్నాడు (కీర్తన 107:9) క్రీస్తుప్రభువిచ్చు దీవెనలు పొందుట. దేవుని వాక్యము ద్వారా ఆధ్యాత్మిక ఆకలి తీర్చబడినదా వాక్యము చదువుట వలన

**దేవుని మీద ఆశపెట్టుకొనుట**

ఎవడు తన దేవుడైన యెహోవా మీద ఆశపెట్టుకొనునో వాడు ధన్యుడు (కీర్తన 146:5) క్రీస్తుప్రభువు రెండవ రాకడకొరకు నిత్య మహిమరాజ్యము కొరకు ఆశతో కనిపెట్టుట ఇట్టి స్థితిగలవారు ధన్యులు-యెహోవా తమకు దేవుడుగాగల జనులు ధన్యులు (కీర్తన 144:15)

నీ హృదయములో దేవుని వాక్యమునకు స్థలమిచ్చి విశ్వాసముతో క్రీస్తు ప్రభువును రక్షకుడిగా అంగీకరిస్తే 2011వ సంవత్సరములో యిదివరకెన్నడు పొందని ఆనందము కలుగును.

**ఇశ్రాయేలును గూర్చి దేవుని ఆజ్ఞ**

ఇశ్రాయేలు ప్రజలకు మోషే, అహరోనుల ద్వారా యెహోవా సెలవిచ్చినది మోషే, అహరోనులు ఐగుప్తు దేశములో ఉండగా యెహోవా వారితో యీలాగు సెలవిచ్చెను. "నెలలో మీకు మొదటిది ఇది సంవత్సరమునకు మొదటినెల. మీరు ఇశ్రాయేలీయుల సర్వ సమాజముతో ఈ నెల దశమి నాడు వారు తమతమ కుటుంబముల లెక్కచొప్పున ఒక్కొక్కడు గొర్రెపిల్ల నైనను...తీసుకొనవలెను. (నిర్గమ 12:1-3)

**నూతన ఆరంభము**

నూతన శకములో ప్రవేశించుటకు గొర్రెపిల్లయే ముఖ్యకారణము. ఇశ్రాయేలీయులకు దేవుడు ఒక నూతన ఆరంభాన్ని మొదలుపెట్టాడు. ఐగుప్తు ఫరో దాసత్వములో మగ్గిపోయిన వారిని బందకములోనున్న వారిని దేవుడు స్వతంత్రులుగాచేసి వాగ్దాన భూమికి నడిపించబోతున్నాడు. ఈ నూతన సంవత్సరము పాప దాసత్వములోనున్న వారిని విడిపించుటకు క్రీస్తు రక్తముతో కడుగుటకు క్రీస్తు ప్రభువు ఆహ్వానము (మత్తయి 11:28)స్వీకరించండి

ఈ నెల దశమినాడు ఒక్కొక్కడు గొర్రెపిల్ల తీసికొనవలెను. ఈ గొర్రెపిల్ల సిలువపై మన పాపముల కొరకు చనిపోయే క్రీస్తుకు సాదృశ్యము. క్రీస్తు వచ్చి మన పాపముల కొరకు సిలువలో చనిపోయి, మనకు విమోచన అనుగ్రహించెను. దేవుడు చెప్పినట్టు ఇశ్రాయేలీయులు గొర్రెపిల్లను వధించి దాని రక్తము కొంచెము తీసికొని వారి ద్వారబందపు రెండు నిలువు కమ్మిల మీద చల్లి మరణము నుండి తప్పించబడి ఐగుప్తునుండి వెలుపలికి వచ్చారు. ఈ మొదటి నెల మొదటి రోజు గొర్రెపిల్లయైన క్రీస్తు రక్తము ద్వారా విమోచింపబడి పావదాస్యమునుండి వెలువలికి రావాడానికి నీవు సిద్ధమేనా? స్వతంత్రుడవైకతే ఈ నూతన సంవత్సర సంతోషములో పాలు పొందగలవు. దేవుని ఆశీర్వాదము పొందగలవు. (1 యోహాను 1:7,9) యేసుక్రీస్తు నందలి విశ్వాసము ద్వారా నూతన సృష్టిగా చేయబడగలము. కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను, ఇదిగో కొత్తవాయెను. (2 కొరింథీ 5:17) నూతన హృదయముతో దేవుని ఆరాధించుము (యెహెజ్కేలు 36:26) కృపగలవాడు మిమ్ములను మీ కుటుంబమును నూతన సంవత్సర వాగ్ధానాలతో, దీవెనలతో నింపునుగాక!

(The Christians future is always as bright as the promises of God)

మారిన జీవితాలు



రమేష్ మిక్కిలినేని, అమెరికా

# రక్షించిన యేసు

విజయవాడకు సమీపంగానున్న గ్రామంలో నా బాల్యాన్ని గడిపాను. నా తల్లిదండ్రులకు ఏకైక వారసుడిని. నా తల్లి విగ్రహ పూజలు, ఆచారాలు పాటిస్తూ విగ్రహారాధనతో పాటుగా హిందూ మతగ్రంథాలు చదవాలని నేర్పించింది. అవన్నీ ఉగ్గుపాలలో నేర్చుకున్న విద్యలుగా అలవాటు ప్రకారము అన్ని ఆచారాలు ఆచరించాను. కానీ వీటిని బట్టి నాలో నిజమైన ఆనందం కలుగలేదు. నా మూఢాచారాలతో పాటుగా నాలో పాప నైజము వృద్ధి కాసాగింది. నేనొక మంచి బాలుడనని తల్లిదండ్రులు నమ్మేవారు. నా స్నేహితులైతే, నన్ను మంచి స్నేహితునిగా పరిగణించి గౌరవించేవారు. నా టీచర్ల అభిప్రాయంలో కూడా నేను చాలా విధేయతగల విద్యార్థిగా భావించేవారు. నా మనసాక్షి దృష్టిలో నాది దుష్ట హృదయమే ననే అవగాహన ఉంది. ఆ రోజుల్లో నా జీవితాన్ని క్రీస్తు ప్రేమలో ప్రభావితం చేస్తూ క్రీస్తును పరిచయము చేసిన నా పిన్నిగారు చెరుకూరి భానుమతిగారు. ఆమె గతంలో క్రీస్తును స్వయ రక్షకునిగా స్వీకరించి, తానున్న గ్రామంలో గణనీయమైన క్రీస్తు సేవలు చేస్తున్నారు. ఆమె నాకు చేసిన ప్రబోధాల్లో, "బాబూ, యేసు క్రీస్తు మాత్రమే రక్షకుడగు దేవుడై యున్నాడు. మనము ఆరాధించే విగ్రమాలు వ్యర్థము అనే భావం తెల్పింది. ఆ విగ్రహాలకు జీవం లేదు."

కీర్తనలు 115:4-7. ఈ విగ్రహాలు మన ప్రార్థనలకు జవాబివ్వలేవు అని చెప్పగా ఆ మాటలన్నీ నా మత పరమైన అహాన్ని దెబ్బతీసాయి. వెంటనే సూటిగా జవాబిచ్చాను. "ఆ క్రీస్తు పడమర దేశస్తులకు పరిమతము. మన హిందూ మతస్తులకు కాదమ్మా" అన్నారు. నా దృష్టిలో క్రైస్తవ్యం పట్ల ఏహ్యాభావము వుండేది. నా దృక్పథంలో క్రైస్తవ మతంపట్ల స్వల్పమైన, సంకుచిత న్యూనతా భావంతో ప్రపంచ వైఖరిపట్ల దురభిప్రాయాలుండేవి. అంతేకాదు. హిందూ దేశ సంస్కృతిని దాని పురాతన ప్రతిభగల దేశంగా గత వైభవాన్ని బట్టి చాలా అతిశయించే వాడిని.

## క్రీస్తులో పయనానికి ఆరంభం

అజేయ దేవుని అద్భుతశక్తి నన్ను తాకింది. మా పిన్నితో మాట్లాడిన మాటలన్నీ అత్యంత ఆకర్షణలో ఆసక్తికరంగా తోచాయి. ఆ తర్వాత నా 16వ యేట 1980 సంవత్సరములో నా జీవిత విధానంలో గణనీయమైన మార్పు కన్పించింది. ఒకరోజు భానుమతి పిన్ని వద్దకు వెళ్లాను.

పిన్నిగారి పిల్లలతో మేమంతా చురుగ్గా సంభాషణలు



కొనసాగించాము. ఆమె నన్ను ఒక ప్రశ్న అడిగింది. "బాబు రమేష్, ఒకవేళ నీవు నమ్మిన విగ్రహాలు, వాటి ప్రక్కన క్రీస్తు నిలబడ్డారనుకో, నీవు ఎలా ఆరాధిస్తావో చెప్పగలవా?'' నేనిచ్చిన జవాబు ఏదనగా, ''నా హిందూమత దేవుళ్ళందరినీ బంగారంతో పూజిస్తే నీవు తెల్పిన యేసును మట్టితో పోలుస్తానండీ" అన్నాను. నా గర్వం నిండిన జవాబును బట్టి నా పిన్ని ఏమీ కంగారు పడలేదు. నా హృదయంలో క్రీస్తు పట్ల తృణీకారముందని గ్రహించి, వెంటనే యిదే నీ జవాబైనట్లయితే, బంగారము దేని నుండి లభిస్తుందో చెప్ప గలవా? వెంటనే మట్టి నుండి లభిస్తుందన్నాను ఎందుకో నేను పరాజయం పొందానన్న భావం కల్గింది.

నేను ఆ చోటు వదిలి వెళ్తూ వుండగా, జరిగిన మాటల భావాలు నా హృదయాన్ని మెల్లగా స్పందించాయి. తిరిగి మా పిన్నిని ఆశ్రయించాను. నాలో క్రీస్తు కొరకైన తపన వివరించాను. క్రీస్తు గూర్చి మరెక్కువ తెలుసుకోవాలనే ఆశను బయలు పర్చాను. ఆమె తన దైన శైలిలో తనకు క్రీస్తుతో గల సన్నిహిత అనుభవం ద్వారా క్రీస్తే మార్గం సత్యం, జీవమనియు ఆయన కన్యక గర్భం వింతైనదనియు, ఆయన సుబోధలు, మరణానుభవాలు పునరుద్ధానుండై తిరగి లేచిన విశేషాలన్నీ తెల్పింది. ఎందుకో క్రీస్తు నన్ను క్షమించి దర్శించి మాట్లాడగలరనే నిరీక్షణ అంకురించింది.

ఆ రోజుల్లో నేను ఇంటరు పరీక్షు వ్రాసి ముగించిన వెంటనే మరలా పిన్నిని చేరి ''నేను ఏం చెయ్యాలి? నేను చనిపోయిన తర్వాత నాకు మోక్షము కావాలి" అని మాట్లాడగా, నా పిన్ని ప్రార్థనకై ప్రత్యేకించిన చిన్న గదిలో నాతో చేరి ప్రార్థించాను.

## క్రీస్తును స్వీకరించుట

'ఓ యేసయ్యా మీరు నా కొరకై పలు బాధలు పొంది సిలువలో మరణించారని మా పిన్ని తెల్పింది. నా కొరకై చేసిన త్యాగానికి కృతజ్ఞతలు. మీరు నాతో మాట్లాడండి. నా పాపాలన్నీ క్షమించండి. నన్ను నీ బిడ్డగా స్వీకరించండి' అంటూ దీనంగా ప్రార్థించాను. వెనువెంటనే నా అంత రంగంలో దాగిన భయంకర పాపస్థితిని గుర్తించాను. అలలుగా పశ్చాత్తాప భావం పొంగి పొర్లింది. మోకరించి మోకాళ్ళపై అవిరామంగా 7 గంటలు కన్నీటితో ప్రార్థించాను. ఆ ప్రార్థన ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో వెలువడింది. వెంటనె బైబిలులోగల వాక్యభాగము నాకు జ్ఞాపకమొచ్చింది. అప్పట్లో నాకి బైబిలు వివరాలు తెలియుదు గానీ పిన్ని మాటలలో గ్రహించగల్గాను. నా మనస్సంతా యేసే. నా హృదము దైవ స్తుతితో నిండి పోయింది. చెప్పన శక్యము గాని శాంతి సమాధానము నన్నావరించింది.

## క్రీస్తులో జీవించుట

ఆ తర్వాత సమీపంలో నున్న క్రైస్తవ మందిరాన్ని దర్శించి క్రమంగా ప్రార్థన, వాక్యం సహవాసంలో ఎడతెగక ఉండు ధన్యత పొందాను. నాలో కోరికలు, స్నేహాలు, అలవాట్లు అన్ని కొట్టొచ్చినట్లు మర్పు చెందాయి. క్రీస్తుతో నూతన జీవితాన్ని ఆరంభించాను. నా జీవిత గమ్యం, నా ఆశయము ఒక్కటే, నాయీ మరణతుల్యమైన జీవితాన్ని నిత్యజీవానికి చేరు యాత్రికునిగా మంచి నిరీక్షణలో క్రీస్తులో ఠీవిగా సాగిపోవాలని నా ఆకాంక్ష. నాలో క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా అనేకుల మధ్య నా సాక్ష్యాన్ని వివరించాను. మరెక్కువగా క్రీస్తును గూర్చిన జ్ఞానం పొందాలని వేదాంత విద్యనభ్యసించాను ఆ కోర్సును బట్టి నాలో ధైర్యం కల్గి కొన్నిప్రాంతలలో సెమినార్లు నిర్వహించు భాగ్యం కల్గి క్రీస్తు పరిచర్యలో స్వదేశీ విదేశాలలో ప్రభువు సేవచేయుగల్గుట నా భాగ్యం. నేటి ఆత్మీయ స్థితికి నడిపించిన నా రక్షకుడైన క్రీస్తుకే మహిమ ఘనత సర్వదా కల్గాలని నా అభిలాష ప్రియ చదువరీ, క్రీస్తు నా రక్షకుడు అందరికీ ప్రభువే. అన్ని దేశాల వారికి అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి క్రీస్తేదేవుడు. ఆయనే సత్యదేవుడు.

ప్రియనేస్తమా, క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించావా? రక్షణ స్థిరత నీకుందా? క్రీస్తుకై సాక్షిగా ఉండాలనే తృష్ణనీలో వుందా? నీ గమ్యమేమి? నీ గురియేమి? నన్ను క్రీస్తు తన స్వంత బిడ్డగా స్వీకరించి శాంతితో నింపి అమెరికా దేశంలో లోకాశలకు లొంగక క్రీస్తును ప్రేమించే ధన్యత నాకిచ్చారు. నా అనుభవం మీలో చైతన్యాన్ని కల్గించి క్రీస్తును చేరాలనే నా మనవి. అదే నా ప్రార్థన. అట్టి ధన్యత పొంది మనమంతా పరలోక వాసులమైనవయుగ సైనికులంకావాలి. ప్రభువు దేవెన మనపై ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఆమేన్!

(శ్రీమతి గ్రేస్ విజయగారి "భూదిగంత యేసుసాక్షులు" పుస్తకం నుండి)




# బైబిల్‌లోని పేర్లు వాటి అర్థాలు

**ఆషేరు** = సౌఖ్యము లేదా సంతోషము. యాకోబు ఎనిమిదవ కుమారుడు – ఆది 30:13; 35:26; 46:17; 49:20; నిర్గ 1:2; 1 దిన 2:2; సంఖ్యా 26:46; 1 దిన 7:40

**ఆషేరు** = సంతోషము గలది.
1) మనష్షే గోత్రస్థానమందలి ఒక పట్టణము – యెహో 17:7
2) ఆషేరు గోత్రము – సంఖ్యా 1:13; 1:40; 1:41; 2:27; 13:13; 26:44; ద్వితీ 27:13; 33:24; యెహో 19:34; 21:6,30; న్యాయా 6:35; 7:23; 1 రాజు 4:16; 1 దిన 6:62, 74; 2 దిన 30:11; లూకా 2:36; ప్రక 7:6

**ఆస్నప్పరు** = కొమ్ములుగల ఆబోతు. ఎజ్రా కాలమునకు ముందు అష్షూరీయులకు ఒక అధిపతి – ఎజ్రా 4:10

**ఆసా** = వైద్యుడు.
1) సొలొమోను మనుమడగు యూదారాజు – 1 రాజు 15 (15సార్లు)16:8,10,23,29; 22:41,43,46; 1దిన 3:10; 2 దిన 14:1,2,8,10,11,12,13; 15:2,8,10,16,17,19; 16:1,2,4,6,7,10,11,12,13; 17:2; 20:32; 21:12; యిర్మీ 41:9; మత్త 1:7,8
2) కుటుంబవితరుడైన ఒక లేవీయుడు – 1దిన 9:16

**ఆసాపు** = సమకూర్చువాడు.
1) రాజైన హిజ్కియా లేఖికుని తండ్రి – 2 రాజు 18:18,37; 2 దిన 29:13; యెష 36:3,22
2) రాజైన దావీదు యొక్క పాటకుల అధిపతి – 1 దిన 6:39; 15:17,19; 16:5,7,37: 25:1,2,6,9; 2 దిన 5:12; 20:14; 29:13,30; 35:15; ఎజ్రా 2:41; 3:10; నెహె 7:44; 11:17,22; 12:35,46; కీర్త 50,73–83 (ప్రతిదానికి శీర్షిక)
3) మరియెక లేవీయుడు – 1 దిన 9:15
4) దావీదు ఏలేబడిలోనున్న మందిర ద్వారపాలకులలో కొందరికి పితరుడగు ఒక లేవీయుడు – 1 దిన 26:1
5) నెహెమ్యా కాలమున పారసీకరాజు యొక్క అడవులను కాయువారిలో ఒకడు – నెహె 2:8

**ఆసియ** = ఆసియ ఖండములో వాయువ్యమూలయందలి దేశము – అ.కార్య 2:9; 6:9; 16:6; 19:10,22,26,27,31; 20:4,16,18; 21:27; 24:18; 27:2; 1 కొరింథీ 1:8; 2 తిమోతి 1:15; 1 పేతు 1:2; ప్రక 1:4

**ఆసెనతు** = 'నాతు' అను ఐగుప్తు దేవతకు శిష్యురాలు. యోసేపు భార్య – ఆది 41:45,50; 46:20

**ఆహాజు** = భోక్త లేదా సొత్తుగాడు.
1) యూదారాజైన హిజ్కియా తండ్రి – 2 రాజు 15:38; 16:1,2,5,7,10,11,15,16,17,19,20; 17:1; 18;1; 20:11; 23:12; 1 దిన 3:13; 2 దిన 27:9; 28:1,17,19,21,22,24,27; 29:19; యెష 1:1; 7:1,3,10,12; 14:28; 38:8; హోషే 1:1; మీకా 1:1
2) రాజైన సౌలు వంశస్థులలో ఒకడు – 1 దిన 8:35:36; 9:41,42

## ఇ

**ఇక్కేషు** = మూర్ఖత్వము లేక యుక్తిగల వాడు. దావీదు ముప్పదిమంది బలాఢ్యులలో ఒకని తండ్రి – 2 సమూ 23:26; 1దిన 11:28; 27:9

**ఇగాలు** = విమోచనకర్త లేదా న్యాయము చేయువాడు.
1) ఇశ్శాఖారు వంశస్థులలో ఒకడు – సంఖ్యా 13:7
2) రాజైన దావీదు దేహరక్షకులలో ఒకడు – 2 సమూ 23:36 (1 దిన 11:38 లో అతని మారుపేరు యోవేలు)
3) యూదా రాజుల వంశమందున్న వారిలో ఒకడు – 1 దిన 3:22

**గమనిక** – ఈ వాక్య భాగాలు మీ బైబిలులో పెన్సిలుతో గుర్తించండి. అర్థాలు రాసుకోండి. వాక్యాన్ని మరింకా బాగా అర్థం చేసుకోవటానికి సాయపడతాయి.

# సొలొమోను - షేబ

(ఆధ్యాత్మిక నవల)

- ఆచార్య ఆరార్కే

## 1

**ఇద్దరు యువకులు అరణ్య మార్గంలో వెడుతున్నారు. వారు ఉత్తమ అశ్వాలను అధిరోహించి వున్నారు. ఈ ఇద్దరు రాకుమారులు, రాచఠీవి వుట్టిపడుతున్న ముఖవర్చస్సు కలిగి గంభీరంగా కనబడుతున్నారు.**

వారిలో ఒకని పేరు అదోనియా, మరొకడు సొలొమోను. దావీదు రాజుకు - బత్షెబాకు పుట్టిన సొలొమోను స్ఫురద్రూపి. అతనిలో తండ్రి పోలికలున్నాయి. తల్లి పోలికలు కూడా కొన్ని లేకపోలేదు. ముక్కు, మేని ఛాయ అచ్చం తల్లిదే. కండ్లు, చూపులు తండ్రివే అని యిట్టే గుర్తించగలం.

ఇద్దరూ గుర్రాలు దిగారు. వేటాడటానికని వచ్చారు. సొలొమోను కు భూతదయ ఎక్కువ. జంతువులను గాయపరచడం, హింసించడం అతడికి సుతరామూ యిష్టం లేదు.

ఏన్‌రిమ్మోను అనే ప్రదేశం నుంచి వచ్చిన 300 మంది గ్రామీణులు రాకుమారులిద్దరికీ అభివాదనం చేశారు. వినోదంగా అందరూ కలసి జానపద నృత్యాలు చేశారు. ఆటలాడుకున్నారు. పాటలు పాడారు. సొలొమోను గురిచూచి బల్లెం విసరగలడు. అదోనియా విలువిద్యలో నేర్పరి.

సొలొమోను ఆయుధాన్ని మోస్తూ వస్తున్న యువకుడి పేరు జబుద్. అతని తండ్రి నాతాను. బెత్లెహేము కాపురస్తుడు.

సొ : జబూద్ - ఏమిటలా వున్నావ్?

జ : రాకుమారా - నాకెందుకో ఈ వుదయం తలపోటు వస్తోంది. భరించలేను.

సొ : అయితే - ఈ చెట్టు నీడన కొంచెం విశ్రమించు - అంటూ సొలొమోను కొంచెం ముందుకు నడిచాడు.

"అబ్బా! - నా కణతల్లో బల్లెం గుచ్చినంతగా నొప్పెడుతోంది" అంటూ జబూద్ వాపోతున్నాడు. ఈ అక్రందన విన్న సొలొమోనుకు తన బాల్యస్మృతులు మస్తిష్కంలో మెదిలాయి.

బయల్ హిజోరు ప్రాంతంలో అప్పుడెప్పుడో గొర్రెలబొచ్చు కత్తిరించటానికని వెళ్ళాడు. అప్పుడు అతనిది చిన్న వయసు. పండుగకని అబ్షాలోము యింటికి వెళ్ళాడు. దావీదు కుమారులంతా కలిసి వచ్చారు. అమ్నోను పెద్దవాడు. అహీనోయాముకు పుట్టినవాడు. ఎజ్రేలు ప్రాంతీయురాలు. అబీగయీలుకు పుట్టినవాడు కిల్యాబు. మీకాయా అందాల రాశి. ఆమెకు పుట్టినవాడు అబ్షాలోము. అదోనియా తల్లి



హగ్గీతు ఇతడు మంచి పొడగరి, షేపట్యా తల్లి అబీటలు. ఎగ్లాకొడుకు ఎత్రీయా. అందరిలో కనిష్టుడు సొలొమోను.తనకింకా జ్ఞాపకముంది. పెద్దవిందు. నర్తకీమణులు నాట్య మాడారు. అందరూ బాగా తిన్నారు. తాగారు.

అమ్నోను చిన్న తమ్ముడితో – ''బాగా తినరా, తాగు,పూ'' అంటున్నాడు. అబ్షాలోము కలిగించుకుని "అన్నా, అమ్నోను తాగి, తాగి, కైపెక్కి నా సోదరిని తామారును చెరిపాడు, మరచిపోయావా" అన్నాడు.

అమ్నోను అవాక్కయి పోయి తలవొంచుకున్నాడు. అబ్షాలోము ఉద్రేకంగా లేచి – "వీణ్ణి కొట్టి చంపండి .... " అంటూ హుంకరించాడు భటుడు బల్లెం విసిరితే – అది సరిగ్గా అమ్నోను కణతలలోగుండా దూసుకుపోయింది. మరో బల్లెపు పోటు అతడి గుండెల్లోకి దూసుకుపోయింది. ప్రక్కనే కూచున్న సొలొమోను మీద రక్తం చిందిపడింది. ఆ తరువాత అబ్షాలోము తండ్రికి ఎదురు తిరిగి పోరాటంలో ప్రాణాలు కోల్పోయాడు.

సొలొమోను మనో వీధికి గత కాలపు రాజకీయాలు వేగంగా మెదలజొచ్చాయి. "నేనే రాజునైతేనా?" అనుకున్నాడు సొలొమోను. మరుక్షణంలో – "అయినా ఆదోనియా వున్నాడుగా నా కన్నా పెద్దవాడు. తండ్రి అతడికే పట్టం కట్టబెడతాడు'' అనుకున్నాడు. ఇశ్రాయేలు, యూదా రాజ్యాలకు నేనే రాజునైతే శాంతి స్థాపన చేస్తా అనే భావన అతని మనసును విడిచిపెట్టడం లేదు.

పరధ్యానంగా సొలొమోను ఓ పొదకేసి చూసాడు. అందులో అల్లంత దూరాన ఏదో కదులుతున్నట్లు కనిపించింది. తేరిచూచాడు. అదో సింహం ! కొదమ సింహం! అంతకు ముందొకసారి మాత్రం సొలొమోను సింహాన్ని చూచాడు. ఎప్పుడో .... ఆ.... జ్ఞాపకముంది. తూర్పు రాజు హీరాము దర్బారులో. కాని – అది మచ్చిక చేయబడిన సింహం. ఉసూరుమంటోంది. అయితే యిది భీకరమైన మృగరాజు. హుందాగా చూపులు నిక్కించి, సొలొమోనుకు భయమనిపించలేదు, ఉల్లాసం కలిగింది. "ఆహా! ఏమిటీవి! మృగరాజు ఎంత పరాక్రమం వొలక బోస్తోంది." అనుకుంటూ వుంటే – అతనిలో దావీదీయ గేయం నినదించింది.

***"యెహోవా కార్యాలు గొప్పవి. వాటియందు ఆనందించి అభ్యసించే వారికి అవి అద్భుతమైనవి ఆయన నీతి నిత్యము నిలిచి వుంటుంది"***

అల్లంతదూరాన ఆదోనియా "జాగ్రత్త! అది కొదమ సింహం" అంటూ కేక పెట్టాడు. వెంటనే ధనస్సును ఎక్కుపెట్టి బాణం సంధించి విడిచాడు. అది సింహం కడుపులో గుచ్చుకుంది. ఆ పరిసరాలన్నీ ప్రతిధ్వనించేలా సింహం గర్జించింది. సొలొమోను కంగారుపడ్డాడు. వెంటనే బల్లెం గురిచూచి విసిరేశాడు. నేలకు వొంగి మరో బల్లెం వదలటానికి గురి చూస్తున్నాడు. కాని అవసరం లేకపోయింది. సింహం నల్లటి రక్తం కక్కింది. గర్జిస్తూ నేలపైకి వొరిగింది. అదోనియా పరుగెత్తుకుంటూవస్తూ, మరో బాణం విడిచాడు.

"ఇంకేమీ అవసరం లేదు. సింహం కూలింది" అన్నాడు. సొలొమోను.

"తమ్ముడూ – దెబ్బ తగిలిందా?"

"లేదు, ముందుగా హెచ్చరిక చేశావు వందనాలు'' అన్నాడు సొలొమోను కృతజ్ఞతా సూచకంగా.

"అనవరంగా సింహాన్ని చంపానే! అది నన్నేమీ చేసి వుండేదికాదు" అని అవ్యక్తమైన బాధ అతడి మనసులో మొదలైంది.

''అన్నా – నువ్వు గొప్ప విలుకాడివి'' అభినందించాడు. ఇంతలో అదోనియా దగ్గరగా వచ్చి, సింహాన్ని కాలితో తన్ని, కళేబరాన్ని పొర్లించాడు.

''ఎంత అందమైన చర్మం. యుహీయేలు దీన్ని జాగ్రత్తగా వొలుస్తాడు" అన్నాడు.

"అది నువ్వే తీసుకో" అన్నాడు సొలొమోను.

"సరే – వందనాలు"

జబూద్ చెట్టు నీడను నిద్రపోయి, సింహగర్జనకు మేల్కొని పరిగెత్తుకుంటూ వచ్చాడు.

నెబాత్ వచ్చేశాడు. అతడు ఎఫ్రాయీయుడు. ''జబూద్! రాకుమారుడిని వదలిపెట్టి నువ్వేం చేస్తున్నావ్? పనికిమాలినివాడివి! నువ్వు యుద్ధానికి తగినవాడివి కావు – ఛీ – ఫో"

"జబూద్ తప్పేమీ లేదు. అతడికి వంట్లో బాగా లేదు. నేనే విశ్రాంతి తీసుకొమన్నాను'' సొలొమోను సమర్థించాడు.

అబ్నేరు కొడుకు యేవేలు అందుకున్నాడు – "అయినా, అతడు రాకుమారుడిని అంటిపెట్టుకుని వుండాలి" యోవేలు మంచి పేరు

మోసిన సైనికుడు.

"రాకుమారులిద్దరూ సింహాన్ని పడగొట్టేశారు. ఇది మామూలు సింహంకాదు" అంటూ యహీయేలు ప్రశంసించాడు. కత్తితో సింహం చర్మం వొలిచేప్రయత్నంలో నిమగ్నమై పోయాడు.

సరే, అందరూ కలసి దుప్పులను, జింకలను వేటాడారు. అరోరాయిాము అనేచోట ఆగారు. వంటలు చేస్తున్నారు. నవ్వులు, కేరింతలు వినబడుతున్నాయి. సరదాగా వుంది. సొలొమోను మధురంగా వేణువు వూదుతూ, కమ్మని గీతాన్ని అలపింప జేస్తున్నాడు.

***"దేవా – నీవే చీకటిని చేశావు. అది రాత్రి అవుతుంది, అడవి జంతువులు తిరుగాడుతాయి, నీ సృష్టి ఎంత రమ్యమో స్వామీ."***

తండ్రి పాడుతుంటే విని, అదే రాగంలో వేణుగానం చేయటం అభ్యసించాడు. ఈ రాత్రివేళ అతని హృదయంలో దేవుని పట్ల కృతజ్ఞత వెల్లి విరిసింది. చల్లని పిల్ల తెమ్మెరలు వీస్తున్నాయి. లేచి, కొంచెం ముందుకు నడిచారు. ఓ ప్రక్కగా యిద్దరువ్యక్తులు నిలిచి, ఏదో మాట్లాడుకుంటున్నారు. అదోనియా, నెబాత్‌లాగా పోల్చుకొన్నాడు.

"రాకుమారా! పెద్ద పొరబాటు చేశావు. నీవు హెచ్చరిక యివ్వకుండా బాణం వెయ్యకుండా వుంటే బావుండేది. సొలొమోను సింహం నోట పడేవాడు" నెబాత్ అంటున్నాడు.

"ఛా – ఎంత మాటన్నావ్ ! తమ్ముడూ ..........."

"యువరాజా ! నీవు సింహాసన మెక్కటానికి అతడు ప్రతిబంధకం" గుసగుసలు పొయ్యాడు నెబాత్.

"అదేమీ కాదు. సొలొమోనుకు అలాంటి ఆశేమీ లేదు. అయినా నేను గదా జ్యేష్టుణ్ణి" అంటున్నాడు అదోనియా ధీమాగా.

"యువరాజా! మళ్ళీ ఆలోచించండి – సొలొమోను తల్లి బత్షెబ, నీ తండ్రికి ప్రియతమ భార్య. నీ తల్లి హగ్గీతు దాసీ దానిలాగా బయటపడివుంది." నెబాత్ వ్యాఖ్య.

"ఇప్పుడు తండ్రిగారి మోజు షూనేమీయురాలు అబీషగు మీదికి మళ్ళిందేమో!" పకపకా నవ్వాడు వ్యంగ్యంగా అదోనియా.

"యువరాజా! మీకు అనుభవంలేదు. యోవాబునడగండి చెబుతాడు. రాజ్యమంతా నీలివార్తలు అట్టుడికినట్లు వుడికిపోతున్నాయి. సొలొమోనులో బెన్యామీను గోత్రం రక్తం వుంది. తెలుసా ! తల్లి ద్వారా అతడు బెన్యామీనీయుడు. అతడు బెన్యామీను గోత్రపు సింహం! నువ్వు యూదా గోత్రపు గొర్రెపిల్లవు తెలిసిందా! సౌలు గోత్రం, దావీదు గోత్రం ఏకీభవిస్తే నీ పని వుట్టిదే. సొలొమోనును ఎంత త్వరగా వొదిలించుకుంటే అంత మంచిది."

"ఇలాంటి అపశకునపు కబుర్లు కట్టిపెట్టు" అంటూ చలిమంటవైపు నడిచాడు ఆదోనియా.

సొలొమోను గతుక్కుమన్నాడు. నాలుగడుగులు వెనక్కు వేశాడు. అతడి అంతరాంతరాల్లోంచి మూలుగు బయులుదేరింది. నిట్టూర్చాడు. అమ్నోను తన సోదరుడే. అబ్షాలోము సోదరుడే. ఇప్పుడూ అదోనియా – యితడూ సోదరుడే. ఎక్కడి సోదరులు – ఏమిటి వైఖరులు? "దేవా – నేను నశించిపోయినా ఫరవాలేదు. నా మూలకంగా రక్తపాతం, జననష్టం కాకుండా కాపాడు తండ్రీ!" అంటూ ప్రార్థించాడు.

ఇంతకుముందే సింహం ఆక్రందనచేసి పడి చచ్చింది. అదే దృశ్యం అతడి మనసులో మెదలడం మానలేదు. ఇది అపశకునమా? మనసు డోలాయమానమై, ఆందోళనలో పడిపోయింది.

అదోనియా చిన్నప్పటి నుండి తనను సముదాయించేవాడు. అబ్షాలోము అన్నాడు అమ్నోనును బయలు హాజారులో హత్య చేసినప్పుడు "తమ్ముడూ భయపడకు – నేనున్నానుగా అంటూ బుజ్జగించిన అదోనియా! హెరోనయిము మార్గాన అతనితో తనూ స్వారీ చేయలేదా! అన్నదమ్ములం ఒకరికొకరం అండదండగా వుంటామనుకోలేదా? సింహం చర్మం యిచ్చాను. అవసరమైతే రాజ్యం కూడా నా కొద్దు. కావాలంటే తీసుకోమను. ఈ సింహం సంఘటన నాంది అయితే, అదే అంతం కావాలి, అంతేకాని – ఇశ్రాయేలు చీలిపోకూడదు" అనుకొన్నాడు.

అదోనియా మీది భ్రాతృ ప్రేమకొద్దీ, చావును గురించిన భయంకొద్దీ ఉద్రేకాలు కట్టలు తెంచుకుని ప్రవహించగా, వెక్కి వెక్కి ఏడ్చాడు సొలొమోను!

అలాగే చెట్టుక్రింద పడుకొని, నిద్రపోయాడు. పొద్దున్నే మామూలు మనిషి అయిపొయ్యాడు. సింహాన్ని వేటాడి చంపినందుకు అందరూ పరస్పరం అభినందించుకొన్నారు.

(మిగతా వచ్చే సంచికలో)

# క్షుప్త ప్రసంగాలు

## కొత్తవి

1. నూతన సృష్టి. 2 కొరి 5:17,గలతీ 6:15,16
2. నూతన జన్మ. యోహాను 3:7,8
3. నూతన జీవితం. రోమా 6:4
4. నూతన హృదయం. యెహెజ్కేలు 11:9
5. నూతన ఆత్మ. యెహెజ్కేలు 30:26
6. క్రొత్త పేరు. 2 కొరి 4:16, ప్రక 3:12
7. క్రొత్త పాట. కీర్త 11:3, ప్రక 5:9, 14:3
8. నూతన నిబంధన (మన ఆధారం) యోహా 3:7,8
9. నూతన మార్గం హెబ్రీ 10:20
10. నూతన వాత్సల్యత విలా 3:23
11. క్రొత్త ఆజ్ఞ యోహాను 13:34
12. క్రొత్త ఆకాశం 2 పేతురు 3:13
13. క్రొత్త మనిషి ఎఫెసీ 2:15

## నూతన నిబంధన

1. శ్రేష్ఠమైన నిబంధన –
   శ్రేష్ఠమైన వాగ్ధానాలు – హెబ్రీ 8:6
2. బలులు ఇక అవసరం లేదు.
   హెబ్రీ 7:27, 10:10,12
3. నూతన, సజీవ మార్గం –
   అతి పరిశుద్ధ స్థలానికి. హెబ్రీ 10:19

## హెబ్రీ పత్రికలో నూతనం/క్రొత్తవి

1. క్రొత్త నిబంధన 8:13, 12:24
2. క్రొత్త ఒడంబడిక 9:15
3. క్రొత్త మార్గము 10:20

## నూతనమైనవి లేదా కొత్తవి

(బైబిల్లో మొదటి నుండి చివరి వరకూ)

1) క్రొత్త జన్మకు అర్ధం – 1 యోహా 3:3
2) నూతన సృష్టి – క్రీస్తుతో, ద్వారా – గల 6:15
3) నూతన, సజీవ మార్గం –హెబ్రీ 10:20
4) క్రొత్తగా జన్మించిన శిశువులా –
   మనం కోరుకోవల్సింది – 1పేతు 2:2
5) అన్నీ క్రొత్తవవుతున్నాయి – 2కొరిం 5:17
6) క్రొత్త పాట – మనమందరము పాడబోయేది.–
   ప్రక 5:9
7) క్రొత్త భూమి, ఆకాశము – దేవుడు చేయనున్నది
   2పేతు 3:13
8) అన్నీ నూతనం – దేవుని కృప చేస్తుంది –
   ప్రక 21:5

## విశ్వాసికో వార్త

ఎఫెసీ *3:14-17* మనకున్నవి..

1. క్రొత్త తండ్రి – **దేవుడు**
2. నూతన స్వభావం – **అంతరంగ పురుషుడు**
3. క్రొత్త ఉద్దేశం – **క్రీస్తు**
4. క్రొత్త మూలము(మన శక్తికి) – **పరిశుద్ధాత్మ**

# FAITH BAPTIST BIBLE COLLEGE

**Peechinamughal Road, P.O. Iringole - 683 548, Ernakulam Dist., Kerala.**

*Phone:* 0484 - 2525994 Cell: 09387488280 *e-mail:* faithbaptist@sify.com

Visit our website: www.fbbcindia.org

*(Accredited by Association of Baptist Bible Colleges & Seminaries in India)*

Invites applications from believers for the following theological training:

| COURSE | DURATION | QUALIFICATION |
|---|---|---|
| Diploma in Theology (Dip.Th.) | 2 yrs | SSLC Pass |
| Bachelor of Theology (B.Th.) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Bachelor of Religious Education (B.R.E) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Bachelor of Ministry (B.Min.) | 3-4 years | 3 yr for +2 or 12th / 4 yr for SSLC |
| Master of Divinity (M.Div.) | 2-3 years | B.Th. with B Grade, B.A. or equivalent |
| Master of Religious Education (M.R.E) | 2 years | B.R.E., B.A. or equivalent |
| Master of Ministry (M.Min.) | 2 years | B.Th., B.R.E., B.A. or equivalent |
| Master of Theology (M.Th.) | 1-2 years with M.Div., | 3-4 years with B.Th. or B.A. |
| Doctor of Ministry (D,Min.) | You may write for details | |

*New students must arrive by June 1st*

- * **S**ix-story building: hostel for men, women
- * **L**arge library with 110 Journals, etc.
- * **Q**ualified teaching staff
- * **E**xcellent spiritual atmosphere
- * **C**omputers, Bible softwares, Internet facilities available for students

**S**cholarships available to the deserving students

**Y**ou may download the application forms from the website or send Rs. 30/- by M.O. to:

***Dean, Faith Baptist Bible College, Peechinamughal Road,***
***P.O. Iringole - 683 548, Ernakulam Dist., Kerala***


## డిసెంబర్ గ.ను.క ఆల్ కరెక్టు వ్రాసినవారి పేర్లు

జి.పాల్-కలసపాడు, వి.భాగ్యలక్ష్మి-విశాఖపట్నం, సి.రాణిప్రమీల-కర్నూలు, డి.ప్రసాదు-రైల్వేకోడురు, యమ్.సాగర్‌బాబు-నంద్యాల, యన్.యన్.చంద్రావతిజేసన్-వైదుకూరు, జి.ప్రసాదరావు-గోకవరం, జేన్‌ఆనంద్-డోన్, బి.సుగుణమ్మ-కావలి, యం.యన్.పురుషోత్తం-పొద్దుటూరు, మెర్సీలారెన్స్-కాకినాడ, సులోచనమ్మ-జమ్మలమడుగు, ఎ.ఉమా-నంద్యాల, టి.దేవకుమారి-చెవుటూరు, జె.సౌందర్యకళ-పలమనేరు, టి.సువార్తమ్మ-కడప, సి.హెచ్.అనీమేరి-హైదరబాదు, బి.ఐజయ్య-జమ్మలమడుగు, వై.పి.మేరీప్రమీల-హిందూపురం, యస్.యఫ్.కస్తూరిభాయి-మదనపల్లి, కె.శెశీల్య-కంచికచర్ల, కె.కనకమ్మ-హన్మకొండ, కె.భారతీదేవప్రియం-కడప, బి.కెంపురత్నకుమారి-వరంగల్, టి.శారద-చెరుకుపల్లి, పి.యస్.భాగ్యవతమ్మ-గిద్దలూరు, సుశీలమనోహర్‌రాజు-నంద్యాల, యన్,బి.ప్రభావతి-బేస్తవారిపేట, హెచ్.సరళమ్మ-గిద్దలూరు, యన్.యస్.యమ్.శిరోమణి-కర్నూలు, యమ్.రత్నకుమారి-అమ్మిరెడ్డిగూడెం, యమ్.రఘాన్సిశాంతకుమార్-హన్మకొండ, జి.విమలప్రభావతి-బద్వేల్, టి.దీనమ్మక్రిస్టోఫర్-హన్మకొండ, జి.స్వర్ణలతసుందర్-కడప, యమ్.మనితాప్రభాకర్-నంద్యాల, కె.ప్రేమరూతు-గుంటూరు, ఆర్.రాజమణి-తాడేరు, యన్.గ్రేస్‌రాజశేఖర్-హైదరాబాదు, కె.దేవకరుణడేవిడ్-అనంతపురం, పి.నయోమి-బెంగళూరు, డి.సుందరరాజన్-కుప్పం, సి.హెచ్.కస్తూరిభాయి-చీరాల, టి.శోభారాణి-హైదరాబాదు, జి.యస్.సునీతారావు-బద్వేల్, వి.ఫ్లోరెన్స్‌చార్లెస్-కరీంనగర్, బి.చంద్రలీల-మదనపల్లి, కె.జె.మార్గరెట్‌పద్మాకర్-గుత్తి, బి.యన్.హేమలతపాల్-మదనపల్లి, వి.శాంతకుమారి-నిడదవోలు, జి.కె.యల్.సుగుణమ్మ-బద్వేల్, జి.నిర్మలాదేవదానం-నిడుబ్రోలు, జె.స్వామినాదన్-కుప్పం, మార్తాయేసుదాస్-జమ్మలమడుగు, యం.సి.మనోహరమ్మ-అనంతపురం, ఐ.డేవిడ్‌రాజు-గోకవరం, డి.శాంతిరత్నం-నందిగామలంక, వి.యమ్.ప్రభావతి-హైదరాబాదు, బి.శాంతకుమారి-కడప, ఆర్.ఆదిత్య-మోదుకూరు, జె.శ్యామల-గుంటూరు, జె.సరోజిని-రాజమండ్రి, జి.ఎస్తేరు-అచ్చంపేట, పి.ఎలిజబెత్‌రాణి-గుంతకల్, హెచ్.బ్యూలాహిమబిందు-గిద్దలూరు, యస్.దేవమణి-ఎమ్మిగనూరు, పి.హిల్డామార్గరెట్-నెల్లూరు, ఆర్.జి.సుశీలఆంద్రూస్-చిత్తూరు.

ఒకతప్పుతో వ్రాసినవారు: కె.కృపానందం-చెన్నై, కె.సలోమిమార్టిన్స్-బీమవరం, బి.ఎలీషారావు-గుడివాడ, జి.జెర్మియా-పెదపులిపాక, జి.రెబ్కమ్మ-కలసపాడు, ఎ.కృపానందం-పొదిలి, టి.సుగుణ-శ్యాంపేట, యస్.సువేదమ్మ-ఎమ్మిగనూరు, కె.సుశీలవెంకటరత్నం-హన్మకొండ, యన్.సత్యనారాయణ-విశాఖపట్నం, ఆర్.యమ్.విజయకుమారి-మదనపల్లి, యమ్.రోజమ్మ-కడప, కె.విజయ-తెనాలి

# ప్రార్థన వేదిక



1. **యమ్.పుష్పవతి - భద్రావతి**
   హేమలత, విశ్వేశ్వరరావు కుటుంబాల కోసం
2. **కె.ఫణిరాజు - రాజమండ్రి**
   వృద్ధాప్యములో ఉన్న వీరి దంపతుల కోసం
3. **బి.నాగేశ్వరరావు - గుంటూరు**
   శారా ఆరోగ్యం, కుమారుని ఉద్యోగం కోసం
4. **బి.సుబద్ర - నెదునూరు**
   నాగవేణి భర్త కోసం, శీరీష వివాహం కోసం
5. **జి.జయమ్మ - తాడిపత్రి**
   ఆరోగ్యం, సాయిప్రసాద్ కోసం
6. **జి.జయసుందరరాజు - తాడిపత్రి**
   కుమారుడు, కుమార్తె కోసం
7. **పి.సతీష్‌బాబు - కర్నూలు**
   పిల్లల చదువులు, ఉద్యోగాల కోసం
8. **యల్.లీలాభాస్కర్ - విశాఖపట్నం**
   ఆధ్యాత్మిక అభివృద్ధి, బిడ్డల చదువు కోసం
9. **ఎ.కె.పాల్ - దార్వాడ**
   పిల్లల చదువులు, వివాహాలు, ఆరోగ్యం కోసం
10. **టి.సత్యం - రాజమండ్రి**
    25వ వివాహ వార్షికోత్సవం, నవీన్ పరీక్షలు కోసం
11. **టి.ఆనందరావు - తాడేపల్లిగూడెం**
    విజయ్‌కుమార్, జ్యోతిర్మయి కోసం
12. **పి.మాణిక్యం - విశాఖపట్నం**
    కనుదృష్టి కోసం
13. **యస్.సరోజినిదేవి - పి.గన్నవరం**
    కుటుంబ ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం
14. **డి.రాజశేఖర్ - విశాఖపట్నం**
    చదువు (సి.ఎ), లిజి చదువు (బి.ఫార్మసి) కోసం
15. **వి.జీవరత్నం - నిడదవోలు**
    నరాల బలహీనత, శాంతికుమారి ఆరోగ్యం కోసం
16. **వై.యన్.ప్రసాదు - విజయవాడ**
    ప్రమోషన్, పిల్లల చదువు, ఉద్యోగాల కోసం
17. **ఎ.జ్ఞానమణి - బెంగళూరు**
    సరోజ, అమ్మ కుటుంబం కోసం
18. **కె.మాణిక్యమ్మ - కర్నూలు**
    విజయ్, అమృతరాజు, కిరణ్‌కుమార్ కోసం
19. **డి.సరస్వతి - విశాఖపట్నం**
    ఆరోగ్యము, ఏంజల్ డేవిడ్ చదువు కోసం
20. **పి.దానమ్మ - మదనపల్లి**
    చైల్డ్‌కేర్ మినిస్ట్రీ, ఆరోగ్యం కోసం
21. **బి.కమలమ్మ - జువ్వలపాలెం**
    మురళీకృష్ణ ఉద్యోగం,నాగులు,దినేష్,కమలమ్మ కోసం
22. **వి.జీవరత్నం - నిడదవోలు**
    ఆరోగ్యం, శాంతకుమారి కోసం
23. **ఏంజలిన్ ఇశ్రాయేలు - బళ్ళారి**
    సురేష్ ఉద్యోగం, రిక్కి, మిన్ని పరిక్షల కోసం
24. **ఎ.కె.జయమ్మ - అనంతపూర్**
    కుమారిని రక్షణ, భర్త ఆరోగ్యం కోసం
25. **వి.మల్లేశ్వరి - విజయవాడ**
    రత్నకుమారి, చంద్రకళ కోసం
26. **పి.రత్నయ్య - బూరుగుపూడి**
    చర్చి నిర్మాణం, కుటుంబం కోసం
27. **సి.హెచ్.విజయకుమార్ - రాజమండ్రి**
    కుటుంబం, నవీన్ (బి.టెక్) చదువు కోసం
28. **టి.మోహన్‌రావు - మెదక్**
    తమ్ముడు, బార్య, పిల్లల కోసం
29. **వై.శ్యామలరావు - విశాఖపట్నం**
    డేవిడ్‌రాజు, మార్తమ్మ ఆరోగ్యం కోసం
30. **యన్.చంద్రలీల - ఉయ్యూరు**
    మనుమడు వివాహం కోసం

## మెదడుకు మేత

# న్యాయాధిపతులలోని పట్టణములు

కూర్పు – పాస్టర్ పి.ప్రతాప్ కుమార్

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ము | క | న | క్రి | ఓ | రే | ము | కు | లే | ట | ని | హె | ల్మ | యి | ఏ | ను |
| కృ | పా | మే | నా | దు | యె | కా | దు | ట | కా | నా | ను | మే | జో | కా | లే |
| ర్మి | పా | ల | స్తీ | నా | గో | రూ | మీ | ట | కా | చి | గో | లు | కా | దు | లే |
| కీ | లు | ము | త్త | యి | క | రు | ష | ము | ను | నో | దా | దు | య | రు | సు |
| లూ | ఏ | టి | ట్టు | గ | డి | నుం | యి | లే | మా | యి | దు | కా | రు | దీ | లే |
| ది | మ | ది | షు | దే | కా | రా | గా | దు | ము | ర | ము | మే | టి | కా | మా |
| యా | తి | యా | నో | యి | హ | క | ను | క్త | స్త్ర | స్త | స | హ | ర్త | అ | ది |
| నీ | నా | ని | దే | మ్న | ను | చి | త | గా | శా | ము | లే | న | ట్టి | దో | పు |
| డు | మ్ము | ర్మే | రా | సొ | త్తు | కా | ని | ధ | ర్మ | గా | డు | ను | గా | డి | వి |
| ట్టి | గా | అ | కా | ర | అ | ఐ | ట్టి | నో | ధ | టు | పు | క | స్త | మ | ది |
| ను | గా | ను | రా | లే | న | దు | గు | లో | ని | కా | రు | వం | టి | దా | ని |
| లో | ప | యి | భా | ర | పు | త | తి | ప్తు | మ | న | లి | ఫీ | మై | టి | న |
| ది | గా | కు | కి | బ్రో | తు | హ | త్తా | వా | డా | కు | డి | చి | ఓ | న | ది |
| మీ | రు | లే | క | నా | ఏ | కు | వి | దు | క | ర | క | దొ | అ | నా | ది |
| కి | ష్ట | ము | రా | న | ద్ధ | ప | గా | ని | దే | ఱ | ని | లో | ప | మై | న |

1. అర్మేనియా
2. కానాను
3. మాదీయ
4. లూదియ
5. యెరూషలేము
6. పాలస్తీనా
7. పద్దనరాము
8. ఐగుప్తు
9. ధర్మశాస్త్రము
10. అరారాతు
11. అర్తహసస్త
12. కిబ్రోతుహత్తావా
13. దాగోను
14. ఓఫీరు
15. కాదేషు
16. అరామ్నహరాయిము

**• డిసెంబర్ గ.ను.క జవాబులు •**

**అడ్డం ▪**

1.మహాకనికర 4.ఇదంతయు 6.బహులోతు 8.ఇంపు 9.నక్కలకు 11.ఊరు 12.మాని (తలక్రిందులు) 13.కాలేదని 15.రిక్తునిగా 17.లోక 19.యేకమై 20.ద్విభాషి 21.నయస్సోను

**నిలువు ▪**

1.మద్యముతో 2.కనబడిన 3.కాయువారు 5.దంతపుపని 7.లోకుల 10.సామానులో 11.ఊపిరి 13.కాగా 14.నిత్యమైన 16.నిర్దోషి 18.కమ్మును 19.యేటి

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. లు జనవరి 25లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

స్పందన కోడ్ నంబరు ..............................

ఊరి పేరు ...........................

## జనవరి గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ⊗ | ⊗ | 4 | | 5 |
| | ⊗ | | ⊗ | | ⊗ | 6 | | ⊗ | |
| | ⊗ | 7 | 8 | | ⊗ | ⊗ | 9 | | |
| | ⊗ | ⊗ | | ⊗ | 10 | 11 | | ⊗ | |
| 12 | 13 | | | | ⊗ | | ⊗ | ⊗ | |
| ⊗ | | ⊗ | | ⊗ | 14 | | | 15 | ⊗ |
| 16 | | | ⊗ | 17 | | ⊗ | ⊗ | | ⊗ |
| ⊗ | | ⊗ | 18 | ⊗ | 19 | | ⊗ | | ⊗ |
| 20 | ⊗ | 21 | | | | ⊗ | 22 | ⊗ | 23 |
| 24 | | ⊗ | | ⊗ | ⊗ | 25 | | | |

## అడ్డం

1. మనమందరము క్రీస్తు - - - - - ఎదుట ప్రత్యక్షము కావలెను
4. మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాము గదా! - - - సాక్ష్యము మరి బలమైనది (1యోహాను)
6. - - ఈ పేరుకు జీవమిచ్చునది అని అర్థము (తలక్రిందులు)
7. దావీదు వడిసెల రాతితో గొల్యాతు - - - కొట్టెను.
9. ఆయన నీతిమంతుల మీదను, అనీతిమంతుల మీదను - - - కురిపించుచున్నాడు (మత్తయి) (తలక్రిందులు)
10 ఫిలిష్తీయుల దేవత - - -
12. మీరు - - - - - - ని చంపించిరి గాని దేవుడాయనను మృతులలో నుండి లేపెను. (తలక్రిందులు)
14. అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని - - - - - దేవుడే మన హృదయములో ప్రకాశించెను. కొరింధి. (తలక్రిందులు)
16. కనాను దేశపు సరిహద్దు స్థలం, ప్రతిష్టితమని అర్థం - - -
17. బుద్ధిపూర్వకముగా చేసిన పాపమునకు - - ఇకను ఉండదు. (హెబ్రీ)
19. తండ్రి సాధ్యమైతే ఈ - - నా యొద్దనుండి తొలగిపోనిమ్ము (యేసు)
21. నీతి - - - - - గలవారై మేల్కొని పాపము చేయకుడి. (కొరింథీ)
24. యధార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించి నడుచువాడు తన ద్రవ్యమును - - కియ్యడు.
25. ఆయన పాదముల వెంట అగ్ని - - - - వచ్చుచున్నది. (హబక్కుకు)

## నిలువు

1. ఇదిగో - - - - - వాకిట నిలచియున్నాడు. (యాకోబు)
2. ఏదేను తోటలోని నదులలో ఒకటి - - -
3. షూలమ్మితి యందు మీకు - - - పుట్టించునదేమి (పరమగీతము)
4. నీ హృదయములో నుండి వ్యాకులమును తొలగించుకొనుము. నీ - - - - - చెరుపుదాని తొలగించుకొనుము. (ప్రసంగి)
5. కాబట్టి - - - - - లను విడిచి మారుమనస్సు పొంది.... సంపూర్ణలమగుటకు సాగిపోవుదము. (హెబ్రీ)
8. - - - - - నా వీపు మీద దున్నిరి (కీర్తన)
11. ప్రాణము తీసి దోషము కట్టుకొనినవాడు - - - పరుగెత్తుచున్నాడు. (సామెతలు)
13. కాబట్టి మీరిక మీదట పరజనులను - - - - లునైయుండక దేవుని యింటి వారైయున్నారు. (ఎఫెసీ)
14. యెహోవా - - - - మనస్సు గలవారిని రక్షించును. (కీర్తన)
15. నేను నా తండ్రి - - - మీద నుండవలెనని మీరెరుగరా! (యేసు)
18. రక్షింపలేని - - - కు మొర్రపెట్టువారికి తెలివిలేదు (యెషయా)
20. నీతిమంతుని నోరు - - పు ఊట.
22. ప్రతివాని చేనిలోను - - మొలుచునట్లు యెహోవా మెరుపులను పుట్టించును. (జెకర్యా)
23. మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖదుఃఖముల యందు ఒకరు - - పడి వినయ మనస్కులై యుండిడి. (పేతురు)

# మహిమ ప్రవేశం



సూర్యాపేట సెంటినరీ బాప్టిస్టు చర్చి సంఘ కాపరి రెవ. డా॥ యం. ప్రభుదాస్ గారి జీవిత భాగస్వామి

## శ్రీమతి ఆలూరి ఎలిజబెత్ గారు

2010 డిసెంబరు 14వ తేదిన  ప్రభువు మహిమలోనికి ప్రవేశించారు.

సోదరి ఎలిజబెత్ గారు ఆదర్శ గృహిణి, ఉత్తమ ఇల్లాలు. ప్రభువును, ఆయన సేవను ప్రాణాధికంగా ప్రేమించే దయాగుణ సంపన్నురాలు.  దేవునికి మహిమ కలిగించే సేవ చేయటానికి,  సంఘ సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి తన భర్త ప్రియ దైవజనులు, రెవ.డా॥యం.ప్రభుదాస్ గారికి వెన్నెముకై నిలిచిన ప్రార్థనా  పరురాలు.

ప్రియ సోదరి ఇక్కడ లేరు కాని ప్రభువు బిడ్డలందరూ శాశ్వతంగా నివసించబోయే నిత్యవాసం పరలోకంలో ఉన్నారు.  నా ప్రియస్నేహితులు, సోదరులు డా॥ ప్రభుదాస్ గారు,

కుమారుడు ప్రభు కిరణ్ కుటుంబ సభ్యుల ఆదరణ కోసం పాఠకులు ప్రార్థించాలని మనవి.

ఇట్లు

**దైవజనులు ఆచార్య ఆరార్కే  గారితో కలిసి  ఇవా. డా॥ దేవసహాయం దండల**

RNI No: 32106/76 Regd No. VJ/057/2009-11
Licenced to post without pre-payment No. PMG/VJ/PWPP/21/2009-11


# శ్రీమతి గ్రేస్ విజయ గారి నూతన ప్రచురణలు




## "భూదిగంత యేసు సాక్షులు"

అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన, సేకరణ. క్రీస్తు నందు ప్రియులు శ్రీ సుందరారావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు తమ తమ ఉద్యోగాల్లో రిటైరయినా, అమెరికాలో నివాసముంటున్నా, దేవుని సేవ చేయాలనే వారికున్న ప్రగాఢమైన వాంఛ, తపన ఎంతో హర్షించదగినది. వారి రచనలన్నీ యేసు ప్రభువు మహిమను చాటేవి అంటే అతిశయోక్తి కాదు. సోదరి గ్రేస్ విజయగారి 11వ పుస్తమిది.




## దేవుని ప్రేమ

మొజాంబిక్ దేశంలో దేవుని ఘనమైన పరిచర్య జరిగిస్తున్న దైవసేవకురాలు హైడిబేకర్ గారి అమూల్యమైన ఈ పుస్తకాన్ని శ్రీమతి గ్రేస్ విజయ గారు తెలుగులోని అనువదించారు. 12వ పుస్తకమిది.

విరాళం 50/- (పోస్టేజి 10/- అదనం)

వెంటనే మీ కాపీ తెప్పించుకోగలరు.

**స్పందన,**

ఇ.యస్.ఐ.హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ-520 004

2010 సం॥లో అనేక ప్రాంతాలలో వాక్యాన్ని ప్రకటించటానికి కృప చూపిన దేవునికి స్తోత్రాలు సమర్పిస్తున్నాము

ప్రత్యేక ప్రార్థనా మనవి

2011 సం॥లో అనేక ప్రాంతాలలో, దేశాలలో వాక్యపరిచర్య చేయటానికి ప్రభువు ద్వారాలు తెరుస్తున్నారు. దేవుడు తన దాసులు డా॥ దేవ గారి మీద నూతన ఆత్మాభిషేకం ఉంచేటట్లు పాఠకులు ప్రార్థించ మనవి.

